## గన్నాథ రథయాత్రలో అపశ్రుతి

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో అత్యంత వైభవంగా జరుగుతున్న జగన్నాథ రథయాత్రలో ఈ రోజు ఉదయం అపశ్రుతి చోటుచేసుకుంది. ఊరేగింపులో భాగమైన ఏనుగులు ఒక్కసారిగా అదుపుతప్పి జనంలోకి దూసుకురావడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడినట్లు ఆలయ అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే... శుక్రవారం ఉదయం 10:15 గంటల సమయంలో రథయాత్ర అహ్మదాబాద్‌లోని ఖాదియా ప్రాంతానికి చేరుకుంది.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


## కన్నప్ప' చాలా బాగుంది.

మంచు విష్ణు హీరోగా, ఆయన తండ్రి మోహన్ బాబు నిర్మాణంలో ప్రతిష్మాత్మకంగా తెరకెక్కిన 'కన్నప్ప' చిత్రం పాన్-ఇండియా స్థాయిలో ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాను తాజాగా మంచు విష్ణు సోదరుడు మంచు మనోజ్ వీక్షించారు. అనంతరం ఆయన ఈ చిత్రంపై చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. కుటుంబ విభేదాలను పక్కనపెట్టి మనోజ్ తన అన్న సినిమాను వీక్షించడం విశేషం.


సూర్యాపేట | శనివారం | 28-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:107 | పేజీలు: 4 | వెల: రూ.1/-



2

### గచ్చిబౌలి-కొండాపూర్ ఫ్లైఓవర్

# బీఆర్ఎస్ ప్రభుత్వ ఘనతే

### ఎస్ఆర్డీపీ కింద 36 ఫ్లైఓవర్లు మేమే కట్టామన్న కేటీఆర్

- నేడు గచ్చిబౌలి-కొండాపూర్ ఫ్లైఓవర్ ప్రారంభం
- ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఫ్లైఓవర్‌కు కాంగ్రెస్ నేత పీజేఆర్ పేరు ఖరారు
- ఇది తమ ప్రభుత్వ ఘనతేనన్న మాజీ మంత్రి కేటీఆర్
- మిగిలినవి పూర్తి చేయాలంటూ కాంగ్రెస్‌పై సెటైర్లు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,జూన్27,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరవాసులకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం కలిగించేందుకు మరో కీలక ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన ఈ మల్టీ లెవెల్ ఫ్లైఓవర్‌ను శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అయితే ఈ ప్రారంభోత్సవానికి ఒక రోజు ముందు, ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఫ్లైఓవర్ నిర్మాణం క్రెడిట్ తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూనే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణంశనివారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్న ఈ ఫ్లైఓవర్‌కు, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత పి. జనార్ధన్ రెడ్డి గౌరవార్థం "పీజేఆర్ ఫ్లైఓవర్"గా నామకరణం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారుఇది మా ప్రభుత్వ ఘనత: కేటీఆర్ఈ ఫ్లైఓవర్ ప్రారంభంపై కేటీఆర్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు.

### చైనాతో సరిహద్దు వివాదానికి

# ముగింపు..


2

- చైనాతో సరిహద్దు ఉద్రిక్తతల పరిష్కారానికి భారత్ చొరవ
- నాలుగు సూత్రాల ఫార్ములాను ప్రతిపాదించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ఎస్సీఓ సమావేశంలో భేటీ
- పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని కూడా ప్రస్తావించిన రాజ్‌నాథ్ సింగ్
- దౌత్య సంబంధాలను మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు


2

### ఎయిర్ ఇండియా విమానానికి

# బాంబు బెదిరింపు

- విమానం క్యాబిన్‌లో టిష్యూ పేపర్‌పై సందేశం గుర్తింపు
- వెంటనే అప్రమత్తమై విస్తృత తనిఖీలు చేపట్టిన అధికారులు
- సోదాల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని వెల్లడి
- ఇది ఆకతాయిల పనేనని నిర్ధారణ, కేసు నమోదు చేసి దర్యాప్తు


2

### కర్ణాటకలో తల్లి పులి, నాలుగు పిల్లలు

# అనుమానాస్పద స్థితిలో మృతి

- మలె మహదేశ్వర వన్యప్రాణి అభయారణ్యంలో ఘటన
- విష ప్రయోగం వల్లే పులులు చనిపోయి ఉంటాయని అనుమానం
- ఆవు యజమాని కోసం అటవీ, పోలీస్ శాఖల ముమ్మర గాలింపు
- ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించిన కర్ణాటక ప్రభుత్వం

### వస్తున్నాయొస్తున్నాయ్.. జగన్నాథ రథ

# చక్రాలొస్తున్నాయ్

### వైభవంగా ప్రారంభమైన పూరీలో జగన్నాథ రథయాత్ర

- జగన్నాథుని దర్శనం కోసం లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
- సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో గుండిచా ఆలయానికి జగన్నాథుడి ప్రయాణం
- ఐదంచెల భద్రత.. 10,000 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- తొలిసారిగా ఏఐ ఆధారిత 275 సీసీటీవీ కెమెరాలతో ప్రత్యేక నిఘా
- దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు పూరీ క్షేత్రానికి పోటెత్తారు





ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పూరీ జగన్నాథ రథయాత్ర శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ అపురూప ఘట్టాన్ని కనులారా వీక్షించేందుకు దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు పూరీ క్షేత్రానికి పోటెత్తారు. దీంతో పూరీ వీధులన్నీ జనసంద్రంగా మారాయి. జై జగన్నాథ నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోతోంది. భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్న భక్తులు స్వామి వారి రథాలను లాగేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.ఏటా ఆషాఢ మాస శు క్లపక్ష విదియ నాడు ఈ యాత్రను నిర్వహిస్తారు. ఈ తొమ్మిది రోజుల ఉత్సవంలో భాగంగా, జగన్నాథ స్వామి తన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి 12వ శతాబ్దానికి చెందిన ప్రధాన ఆలయం నుంచి గుండిచా ఆలయానికి యాత్రగా వెళ్తారు. పురాణాల ప్రకారం గుండిచా ఆలయాన్ని స్వామి వారి జన్మస్థలంగా భక్తులు విశ్వసిస్తారు. సుమారు 3 కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్రలో భక్తులు జగన్నాథుడి రథమైన 'నందిఘోష్', బలభద్రుడి రథం 'తాళధ్వజ', సుభద్ర దేవి రథం 'దర్పదళన్'లను స్వయంగా లాగుతారు.భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రథయాత్ర సందర్భంగా పూరీలో ఐదంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. 200 ప్లాటూన్ల పోలీసు బలగాలతో పాటు, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్ వంటి కేంద్ర బలగాలకు చెందిన 8 కంపెనీలను మోహరించారు. ఈ ఏడాది యాత్ర కోసం పూరీ నగరం చుట్టూ సుమారు 10,000 మంది ఒడిశా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, హోంగార్డులు విధుల్లో ఉన్నారు.ఈసారి భద్రతలో భాగంగా ఆధునిక సాంకేతికతను కూడా వినియోగిస్తున్నారు. ఉత్తరా స్క్వేర్ నుంచి పూరీ పట్టణం వరకు, అలాగే పూరీ నుంచి కోణార్క్ మార్గంలో దాదాపు 275 ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ట్రాఫిక్, భక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు తొలిసారిగా ఒక ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాన్ని కూడా నెలకొల్పారు.

### తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్

# షెడ్యూల్ విడుదల


2

- మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ పూర్తి
- శనివారం నుంచి జులై 7 వరకు స్లాట్ బుకింగ్‌కు అవకాశం
- జులై 18 నాటికి తొలి దశ సీట్ల కేటాయింపు పూర్తి
- జులై 25 నుంచి రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం
- జులై 30లోగా రెండో విడత సీట్లను కేటాయించనున్న అధికారులు


2

### కక్ష సాధింపు మాని

# మరమ్మతులు చేపట్టాలి

- మంజీరా బ్యారేజీని ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టిందన్న కేటీఆర్
- మేడిగడ్డపై యాగీ.. మంజీరాపై మౌనమా? అని ప్రశ్న
- మంజీరాకు ముప్పు.. రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### కేసీఆర్, కేటీఆర్ జైలుకు

# వెళ్లాల్సిందే


2

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరైన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- కేసీఆర్, కేటీఆర్‌లకు శిక్ష పడితేనే ఇలాంటివి పునరావృతం కాబోవని వ్యాఖ్య

# ఢిల్లీ విమానాశ్రయంలో కలకలం.. ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు!

దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ రోజు ఉదయం తీవ్ర కలకలం రేగింది. ఎయిర్ ఇండియా విమానంలో బాంబు ఉందంటూ వచ్చిన ఓ బెదిరింపుతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమై విస్తృత తనిఖీలు చేపట్టగా, అది బూటకపు బెదిరింపని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే... ఢిల్లీ విమానాశ్రయంలోని టెర్మినల్ 3 వద్ద ఉన్న ఎయిర్ ఇండియా విమానంలోని క్యాబిన్‌లో సిబ్బందికి ఓ టిష్యూ పేపర్ లభించింది. దానిపై "ఎయిర్ ఇండియా 2948 ఏ %u%3లో బాంబు ఉంది" అని రాసి ఉండటాన్ని గమనించిన సిబ్బంది, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ బెదిరింపు సందేశంతో విమానాశ్రయ భద్రతా అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించి, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ప్రయాణికుల లగేజీతో పాటు విమానంలోని ప్రతి అంగుళాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గంటల తరబడి సాగిన ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభించలేదు. దీంతో ఇది ఎవరో ఆకతాయిలు చేసిన పనిగా అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, టిష్యూ పేపర్‌పై సందేశం రాసిందెవరనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవల కాలంలో విమానాలకు, విమానాశ్రయాలకు ఇలాంటి బెదిరింపులు ఎక్కువ కావడం ఆందోళన కలిగిస్తోంది.

# కేసీఆర్, కేటీఆర్ జైలుకు వెళ్లాల్సిందే

– ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

తెలంగాణలో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లపై తీవ్ర విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వంటి దుశ్చర్యలకు పాల్పడినందుకు వారికి కచ్చితంగా శిక్ష పడాలని, వారిద్దరూ జైలుకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విశ్వేశ్వర్‌రెడ్డిని ప్రశ్నించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తాను గతంలో ఫోన్ ట్యాపింగ్‌పై ఫిర్యాదు చేసినందుకే తనపై కక్షపూరితంగా తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. "గతంలో నా ఫోన్ చాలాసార్లు ట్యాప్ అయింది. దీనిపై నేను అప్పుడే ఫిర్యాదు చేశాను. ఇప్పుడు ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరగాలి" అని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఫోన్ ట్యాపింగ్ ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కేసీఆర్, కేటీఆర్‌లకు కఠిన శిక్ష విధించాలని విశ్వేశ్వర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని పార్లమెంటు సమావేశాల్లో కూడా ప్రస్తావించి, జాతీయ స్థాయిలో చర్చిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సమగ్రంగా నిరూపించేందుకు అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహాయం కూడా తీసుకోవాలని ఆయన సూచించారు.

# తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**- తెలంగాణలో పురపాలక ఎన్నికల నిర్వహణలో జాప్యం**

**- జోక్యం చేసుకున్న ఉన్నత న్యాయస్థానం**

**- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ**

**- ఎన్నికలు ఎందుకు ఆలస్యమయ్యాయో చెప్పాలని ఆదేశం**

**- తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా**

తెలంగాణలో పురపాలక ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై రాష్ట్ర హైకోర్టు దృష్టి సారించింది. నిర్ణీత సమయంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదో స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, ప్రభుత్వ స్పందనను కోరింది. రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరుగుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించింది. సకాలంలో ఎన్నికలు జరపకపోవడానికి గల కారణాలను తమకు నివేదించాలని నోటీసులో స్పష్టంగా పేర్కొంది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది.

# తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ తన విచారణ నివేదికను సర్వోన్నత న్యాయస్థానానికి సమర్పించింది. దర్యాప్తులో వెలుగుచూసిన కీలక అంశాలతో కూడిన ఈ నివేదికను రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందజేసింది.ఈ కేసు దర్యాప్తులో ఇప్పటివరకు సాధించిన పురోగతిని, నిందితులు వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసిన పిటిషన్ల వివరాలను సిట్ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలుస్తోంది. కేసు విచారణ సజావుగా సాగకుండా నిందితులు సృష్టిస్తున్న అడ్డంకుల గురించి కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. దర్యాప్తు ప్రక్రియను అడ్డుకునేందుకు నిందితులు ప్రయత్నిస్తున్నారని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండా, ఈ కేసులో మరిన్ని తీవ్రమైన ఆరోపణలను కూడా సిట్ తన నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిట్ పేర్కొన్నట్టు సమాచారం.

# మంజీరాకు ముప్పు.. రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు

జూరాల ప్రాజెక్టు ఘటన జరిగి ఒక్కరోజు కూడా గడవకముందే, ఇప్పుడు హైదరాబాద్ జంట నగరాల దాహార్తిని తీర్చే మంజీరా బ్యారేజీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఈ చేతకానితనం వల్లే నిన్న జూరాలకు, నేడు మంజీరాకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని ఆయన ఆరోపించారు. గత మార్చి 22న స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం మంజీరా బ్యారేజీని పరిశీలించి, దాని భద్రతపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ నివేదికను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమని మండిపడ్డారు. ఊహించని వరద ప్రవాహం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, మంజీరా బ్యారేజీపై కూడా వరద ఒత్తిడి పెరిగి పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని, ఆప్రాన్ కొట్టుకుపోయిందని, స్పిల్‌వే దెబ్బతిన్నదని ఎస్డీఎస్ఓ నివేదిక స్పష్టంగా హెచ్చరించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం దారుణమని విమర్శించారు. ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా మేడిగడ్డ మరమ్మతులు చేపట్టకపోవడం, ఇప్పుడు ఎస్డీఎస్ఓ హెచ్చరించినా మంజీరాను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వానికి, దుర్మార్గపు వైఖరికి నిదర్శనమని కేటీఆర్ నిప్పులు చెరిగారు. "మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్ల పగుళ్లపై నానా యాగీ చేసిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. ఇప్పుడు మంజీరా పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులపై కక్ష గట్టి, చిన్నపాటి మరమ్మతులు కూడా చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో ఎగువ నుంచి మంజీరాలోకి వరద ఉద్ధృతి పెరిగితే బ్యారేజీ మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు పక్కనపెట్టి మేడిగడ్డ, మంజీరా బ్యారేజీలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ కక్ష సాధింపులతో కాలం గడుపుతూ తాగు, సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదని కేటీఆర్ హెచ్చరించారు. చివరగా ఆయన 'జై తెలంగాణ' అని తన ప్రకటనను ముగించారు.

# తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్: స్లాట్ బుకింగ్ ప్రారంభం

తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోరుకుంటున్న విద్యార్థుల కోసం ఒక ముఖ్యమైన ప్రకటన వెలువడింది. తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. ఈ సంవత్సరం ప్రవేశ ప్రక్రియను మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా, స్లాట్ బుకింగ్ ప్రక్రియ శనివారం (జూన్ 28) ప్రారంభమై జులై 7వ తేదీ వరకు కొనసాగుతుంది. విద్యార్థులు తమకు అనువైన స్లాట్‌ను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత, జులై 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. విద్యార్థులు ఎంచుకున్న ఆప్షన్ల ఆధారంగా, జులై 14, 15 తేదీల్లో మాక్ సీట్ల కేటాయింపు ఉంటుంది. జులై 18వ తేదీలోపు మొదటి విడత సీట్లను కేటాయించి ప్రవేశ ప్రక్రియను పూర్తి చేస్తారు. మొదటి విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత, రెండవ విడత ప్రక్రియను జులై 25 నుంచి ప్రారంభించనున్నారు. రెండవ విడతలో భాగంగా జులై 26న ధ్రువపత్రాల పరిశీలన ఉంటుంది. అదేవిధంగా, జులై 26, 27 తేదీల్లో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు విద్యార్థులకు అవకాశం ఇస్తారు. ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, జులై 30వ తేదీలోపు రెండవ విడత సీట్ల కేటాయింపును పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థులు ఈ తేదీలను జాగ్రత్తగా గమనించి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఆవును చంపిందని పగ.. ఐదు పులుల ప్రాణాలు తీసిన విష ప్రయోగం

కర్ణాటకలోని ప్రసిద్ధ మలె మహదేశ్వర వన్యప్రాణి అభయారణ్యంలో అత్యంత విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. ఒక తల్లి పులి, దాని నాలుగు పిల్లలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాయి. విష ప్రయోగం కారణంగానే ఇవి మరణించి ఉంటాయని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ అమానవీయ ఘటనపై కర్ణాటక ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. చామరాజనగర్ జిల్లాలోని మలె మహదేశ్వర వన్యప్రాణి అభయారణ్యం పరిధిలోని హుగ్యం రేంజ్, మీన్యం అటవీ ప్రాంతంలో ఈ దారుణం గురువారం వెలుగు చూసింది. తొలుత తల్లి పులి, మూడు కూనలు చనిపోయినట్లు వార్తలు వచ్చినా, ఆ తర్వాత మొత్తం నాలుగు పిల్లలు సహా తల్లి పులి మరణించినట్లు అధికారులు తాజాగా ధ్రువీకరించారు. ఈ ఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టిన అధికారుల కథనం ప్రకారం అడవి సమీపంలో మేస్తున్న ఒక ఆవును ఈ పులి చంపి, దాని కళేబరాన్ని అడవిలోకి లాక్కెళ్లింది. ఆవు కళేబరాన్ని గమనించిన స్థానిక పశువుల కాపరులు, ప్రతీకారంతో దానిలో విషం కలిపి ఉండవచ్చని భావిస్తున్నారు. అనంతరం ఆ కళేబరాన్ని తినడానికి వచ్చిన తల్లి పులి, దాని పిల్లలు విష ప్రభావంతో మృత్యువాత పడి ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై అటవీ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా దర్యాప్తు ముమ్మరం చేశారు. పులి చంపిన ఆవు కళేబరాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు, దాని యజమానిని గుర్తించేందుకు శుక్రవారం గాలింపు చర్యలు ప్రారంభించారు. జాతీయ పులుల సంరక్షణ ప్రాధికార సంస్థ (ఎన్‌టీసీఏ) మార్గదర్శకాల ప్రకారం, పులి పిల్లలకు శుక్రవారం, తల్లి పులికి గురువారమే పోస్టుమార్టం పూర్తి చేశారు. ఇది అత్యంత హేయమైన చర్య: విజయేంద్రఈ ఘటనపై కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. "మహదేశ్వరుని వాహనంగా పులిని పూజించే పవిత్ర మలె మహదేశ్వర కొండల్లో ఒకేసారి ఐదు పులులు మరణించడం అత్యంత అమానుషం, దిగ్భ్రాంతికరం" అని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విష ప్రయోగమే ఈ మరణాలకు కారణమైతే, ఇది అత్యంత హేయమైన, ఖండించదగిన చర్య అని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దర్యాప్తు బృందం నిజానిజాలను త్వరితగతిన నిగ్గు తేల్చి, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. వన్యప్రాణుల సంరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని, అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలి: మంత్రి ఈశ్వర్ ఖండ్రేఈ ఘటనపై కర్ణాటక అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే గురువారం స్పందించారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీసీసీఎఫ్) ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించామని, మూడు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. దేశంలోనే పులుల సంఖ్యలో కర్ణాటక (563) రెండో స్థానంలో ఉందని, ఇలాంటి రాష్ట్రంలో ఈ ఘటన జరగడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 906 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ అభయారణ్యం పులులు, ఏనుగులు, చిరుతపులులు వంటి అనేక వన్యప్రాణులకు నిలయం.

# చైనాతో సరిహద్దు వివాదానికి ముగింపు.. నాలుగు సూత్రాలు ప్రతిపాదించిన భారత్

భారత్–చైనా మధ్య చాలాకాలంగా కొనసాగుతున్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించి, ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా నాలుగు సూత్రాలతో కూడిన ఒక ప్రత్యేక ఫార్ములాను భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చైనాకు ప్రతిపాదించారు. చైనాలోని కింగ్‌డావోలో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సమావేశం సందర్భంగా ఆయన చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సరిహద్దుల్లో శాంతిని పునరుద్ధరించడమే లక్ష్యంగా రాజ్‌నాథ్ ఈ ప్రణాళికను చైనా ముందుంచారు. రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించిన నాలుగు అంశాల ప్రణాళికలో సరిహద్దు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే కీలకమైన అంశాలు ఉన్నాయి. 2024లో బలగాల ఉపసంహరణ కోసం చేసుకున్న ఒప్పందానికి ఇరు దేశాలు కట్టుబడి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. రెండోదిగా, సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలను పూర్తిగా చల్లార్చేందుకు నిరంతర ప్రయత్నాలు కొనసాగించాలని సూచించారు. మూడో అంశంగా, సరిహద్దుల మార్కింగ్, డీలిమిటేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, వివాదాలకు శాశ్వత ముగింపు పలకాలని ప్రతిపాదించారు. చివరగా, ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకోవడానికి, సంబంధాలను మెరుగుపరచడానికి ఇప్పటికే ఉన్న ప్రత్యేక ప్రతినిధుల స్థాయి యంత్రాంగాన్ని ఉపయోగించుకుని కొత్త ప్రక్రియలను రూపొందించాలని తెలిపారు. ఈ సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ కేవలం చైనా సరిహద్దు అంశాలకే పరిమితం కాలేదు. పాకిస్థాన్ ప్రేరేపిత సరిహద్దు ఉగ్రవాదం అంశాన్ని కూడా ఆయన చైనా రక్షణ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో భారత్ ఎంతమాత్రం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా 'ఆపరేషన్ సిందూర్' అనేది ఇప్పుడు భారత్ స్పష్టమైన, సైద్ధాంతిక వైఖరి అని ఆయన నొక్కిచెప్పినట్లు సమాచారం. ఈ చర్చల ద్వారా సరిహద్దుల్లో శాంతిని నెలకొల్పడంతో పాటు, వ్యూహాత్మక అంశాలపై కూడా భారత్ తన దృఢమైన వైఖరిని చైనాకు స్పష్టం చేసినట్లయింది.

# హైదరాబాద్‌లో మరో ఫ్లైఓవర్.. ప్రారంభానికి ముందే కేటీఆర్ ఆసక్తికర ట్వీట్

హైదరాబాద్ నగరవాసులకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం కలిగించేందుకు మరో కీలక ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన ఈ మల్టీ లెవెల్ ఫ్లైఓవర్‌ను శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అయితే ఈ ప్రారంభోత్సవానికి ఒక రోజు ముందు, ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఫ్లైఓవర్ నిర్మాణం క్రెడిట్ తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూనే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణంశనివారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్న ఈ ఫ్లైఓవర్‌కు, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత పి. జనార్ధన్ రెడ్డి గౌరవార్థం "పీజేఆర్ ఫ్లైఓవర్"గా నామకరణం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది మా ప్రభుత్వ ఘనత: కేటీఆర్ఈ ఫ్లైఓవర్ ప్రారంభంపై కేటీఆర్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్డీపీ) కింద నిర్మించిన మరో కీలక ప్రాజెక్టు అందుబాటులోకి రావడం గర్వంగా, సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ పౌరుల తరఫున మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తమ పదేళ్ల పాలనలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు 42 ఫ్లైఓవర్లకు ప్రణాళికలు రూపొందించామని, వాటిలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని కేటీఆర్ గుర్తుచేశారు. మరో 6 ప్రాజెక్టులు 2024 నాటికి పూర్తి కావాల్సిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. "మిగిలిన ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం వారి పాలనాకాలం పూర్తయ్యేలోపు అయినా పూర్తి చేయాలని కోరుకుంటున్నాను" అంటూ ఎద్దేవా చేశారు.

# మదర్ డైరీ చైర్మన్ ఏకగ్రీవ ఎన్నిక

వలిగొండ జూన్ 27 (నిజం చెపుతాం) మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో శుక్రవారం జరిగిన మదర్ డైరీ ఎన్నికలలో మల్లం కిష్టయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కంచర్ల మధుసూదన్ రెడ్డి, గాడిపల్లి సుజాత, గుండు లక్ష్మమ్మ, మారబోయిన పరశురాములు, బూడిద రామచంద్రు, ఉ క్కుర్తి బాలయ్య, మందుల కిష్టయ్య, కలుకూరి బాలకృష్ణ, నారి ముత్యాలు, సెక్రెటరీ బూడిద చంద్రమౌళి, మాజీ చైర్మన్లు బూడిద పాపయ్య, కలుకూరి శంకరయ్య, సభ్యులు చెవ్వ వెంకటేశం, గుండు శేఖర్, మంటి నరసింహ, బుడిగె రమేష్, బూడిద యాదయ్య, పైల్ల లలిత తదితరులు పాల్గొన్నారు



# రాజ్యసభ సభ్యుడు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య కు సన్మానం

మునుగోడు జూన్ 27 (నిజం న్యూస్): హైదరాబాద్ లోని రాజ్యసభ సభ్యుడు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య బిజెపి నుంచి రాజ్యసభ సభ్యుడు ఎన్నికయిన సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ళ జానయ్య చిరు సన్మానం చేసి న్నారు సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న బిసి వర్కింగ్ అధ్యక్షులు నీలా వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, బిజెపి మండల పార్టీ నాయకులు నీలా అంజయ్య, కదారి నర్సింహ్మా, కొమ్మ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు...



# అడిషనల్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు

ఆత్మకూర్(ఎం) జూన్ 27 (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఆత్మకూరు మండల శాఖ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరుగుతున్నాయని ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో చెరువులో బఫర్ జోన్ ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఉన్నటువంటి ఇండ్లను తొలగించడం చేస్తూ ఉంటే ఆత్మకూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చినంత మాత్రాన చెరువులో ఇల్లు కట్టడానికి ప్రయత్నిస్తున్న అక్రమదారులు వారి పైన చర్యలు తీసుకోవాలి వెంటనే ఇంటి నిర్మాణం నిలిపివేయాలని.ఈరోజు ఎమ్మార్వో ఎంపీడీవోకి కార్యదర్శి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,బిజెపి రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య,జిల్లా కార్యవర్గ



సభ్యుడు బొబ్బిలి ఇంద్రారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ,ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడి సాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు, లోడి వెంకటయ్య బిజెపి నాయకులు సాయి రెడ్డి,చంద్రారెడ్డి కొత్త భాస్కర్ రెడ్డి బీజేవైఎం నాయకులు,మజ్జిగ నరేష్ బండారు సాయి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

వలిగొండ జూన్ 27 (నిజం చెపుతాం) మండలం పరిధిలోని అరూరు గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో లబ్ధిదారులు బుడ్డ బాలయ్య ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శుక్రవారం పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి నిరుపేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదని ప్రభుత్వమని మళ్లీ ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదవారికి ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని ఇది గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి, బుర్ర శ్రీశైలం, దామర అంజయ్య, బత్తిని



వెంకటేష్, రెబాస్ నరేష్, కేదరి నరేష్, కసిరబోయిన మహేష్, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బుడ్డ బాలయ్య పాల్గొన్నారు.

# టీజేయు మండల అధ్యక్షుడిగా కూళ్ల సిద్దులు

**- నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూరు బాబా.**

ఆలేరు జూన్ 27 (నిజం చెపుతాం)తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆలేరు మండల అధ్యక్షుడిగా కూళ్ల సిద్దులు ని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా.ఈ సందర్భంగా సిద్దులు కి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలపై టిజెయు పక్షాన నిరంతరం పోరాటం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్,జిల్లా ఉ



పాధ్యక్షులు వంగరి శివకుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ నబీ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన మందముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 27 (నిజం చెపుతాం)ఉప్పల్ డివిజన్ మెయిన్ రోడ్డులో శ్రీ రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం జరిగిన టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఎంపీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమం లో యజమానులు సి ప్రదీప్ రాజు, సి మధుసూదన్ రాజు, సందీప్ రాజు,వలపు శ్రీకాంత్ యాదవ్, బుల్లెట్ అశోక్,నరేష్ ముదిరాజ్,డిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, వంశీ గౌడ్, ఇతరులు పాల్గొన్నారు



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

వలిగొండ జూన్ 27 (నిజం చెపుతాం) మండల పరిధిలోని అరూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో బుర్ర శ్రీశైలం కు 60,000 వేల రూపాయలు చెక్కును డిసిసి ఉపాధ్యక్షులు శుక్రవారం అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పేదలకు వరం లాంటిది అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి, దామెర అంజయ్య, బత్తిని వెంకటేష్, రెబాస్ నరేష్, క్యాదరి నరేష్, కసిరబోయిన మహేష్ పాల్గొన్నారు.




# అంతర్రాష్ట్ర దొంగల మూట నుపట్టుకున్న పోలీసులు

**- సిఐ చరమందరావు**

హుజూర్ నగర్ జూన్ 27 నిజం చెపుతాం న్యూస్డిగోప్పల గ్రామం దుర్గి మండలం పల్నాడు జిల్లాకు చెందిన చల్ల పెద్దిరాజు మరియు బత్తుల శ్రీను ఇరువురు కలిసి వారి వద్ద పంచలోహాల వినాయకుని విగ్రహం ఉన్నది అని, అట్టి విగ్రహాన్ని ఇంట్లో పెట్టుకుంటే అంతా మంచి జరుగుతుందని అది చాలా విలువైనదని, అమ్ముకుంటే చాలా డబ్బులు వస్తాయని అమాయకులు నమ్మించి మోసం చేసి డబ్బులు పొందాలని పథకం వేసి, అట్టి పథకానికి బత్తుల శీనుకు తెలిసినటువంటి కోదాడ ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఉప్పుతల వినయ్ %ు% మద్దెల రజిని కుమార్ అని వారిని వాడుకొని అందరూ కలిసి ఒక పథకం ప్రకారం అట్టి విగ్రహాన్ని అమాయకులకు అమ్మాలని నిర్ణయించుకొని, రజిని కుమారు కు తెలిసిన హుజూర్నగర్ లోని రామసామిగట్టు నందు నివాసం ఉండే సయ్యద్ మదారు కు తెలిపినారు, మదార్ ఆ విషయం తెలిసి ఆశతో కొనడానికి ఒప్పుకోనగా, నాల్గురు కలిసి నిన్న అనగా తేదీ 26.06.2025 రోజు మధ్యాహ్నం సమయంలో మదార్ ఇంటికి వెళ్లి మొదటగా డబ్బులు అడగగా మదార్ విగ్రహం చూపిస్తేనే డబ్బులు ఇస్తాను అని వారికి చెప్పగా వారు మొదటగా వెయ్యి రూపాయలు డబ్బులు తీసుకొని విగ్రహాన్ని చూపించగా మదర్ అట్టి విగ్రహాన్ని చూసి అది ఇత్తడి విగ్రహం అని గ్రహించి వీరు మోసం చేయుటకు వచ్చినారు అని అనుమానపడగానే వారు వెయ్యి రూపాయలు తీసుకొని అక్కడి నుండి పారిపోయినారు, వెంటనే ఇట్టి విషయంపై మదార్ హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ నందు కేసు పెట్టగా, పోలీసు వారు వారి గురించి వెతకగా వారు హుజూర్నగర్ బస్టాండ్ నందు దొరికినారు, వారిని విచారించి వారి వద్ద నుండి వెయ్యి రూపాయలు 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు, అదేవిధంగా మదార్ వద్ద వదిలిపెట్టిన ఇత్తడి విగ్రహాన్ని కూడా



స్వాదీనం చేసుకోని వారిని కోర్ట్ కు పంపనైనది.

వారి పూర్తి వివరములు

1) చల్ల పెద్దిరాజు అలియాస్ రాజు తండ్రి కొండలు, వయసు: 33 సంవత్సరాలు, కులం: వడ్డెర, వృత్తి: వ్యవసాయం, నివాసం: అడిగొప్పుల గ్రామం దుర్గి మండలం పల్నాడు జిల్లా

2) బత్తుల శ్రీను తండ్రి గురవయ్య, వయస్సు: 29 సంవత్సరాలు, కులం: వడ్డెర, వృత్తి: వ్యవసాయం మరియు గొర్ల కాపరి, నివాసం: అడిగొప్పుల గ్రామం దుర్గి మండలం పల్నాడు జిల్లా

3) మద్దెల రజిని కుమార్ ఏ రజిని తండ్రి ప్రాన్సిస్, వయసు: 43 సంవత్సరాలు, కులం: మాల, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: కొమరబండ గ్రామం కోదాడ మండలం

4) ఉప్పుతల వినయ్ ఏ పండు తండ్రి మరీలు, వయస్సు: 30 సంవత్సరాలు, కులం: వడ్డెర, వృత్తి: మ్యారేజ్ బ్యూరో, నివాసం: సాయికృష్ణ థియేటర్ దగ్గర కోదాడ టౌన్.

ఇట్టి కేసులో ఛేదించుటలో కృషి చేసినవారు, హుజూర్నగర్ సీఐ చరమంధరాజు హుజూర్నగర్ఎస్ఐ భూలరామిరెడ్డి ఐడిపార్టీ సిబ్బంది నాగరాజు %ు% శంబయ్య. తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రజా దీవెన విలేఖరి జన్మదిన వేడుకలు

**- జర్నలిస్ట్ వృత్తికి వన్నె తెస్తున్న బంక వెంకట్ రత్నం- ఉత్తమ్ పద్మావతి రెడ్డి.**

కోదాడ, జూన్ 27( నిజం చెపుతాం)జర్నలిస్టుగా ప్రజా దీవెన దినపత్రిక ఇంచార్జ్ బంక వెంకటరత్నం సేవలు ప్రశంసనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెంకటరత్నం జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఆరు పదుల వయసు దాటిన అవిశ్రాంతంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే బాధ్యతమైన జర్నలిస్టు వృత్తిలో ఉంటూ వెంకటరత్నం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వెంకటరత్నం ని ఆదర్శంగా తీసుకొని విలేకరులు జర్నలిస్టు వృత్తికి వన్నె తేవాలన్నారు. వెంకటరత్నం నిండు నూరేళ్లు జర్నలిస్టుగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ తినిపించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్



యూనియన్ నాయకులు కారింగుల అంజన్న గౌడ్, సోంపంగ గణేష్, పిడమర్తి గాంధీ, మాతంగి సురేష్, కాసర్ల సత్యరాజు, వేపూరి సుధీర్, కుడుముల సైదులు, సంపత్, వాసు, ఆళ్లూరి చరణ్, వేజెండ్ల శివ, తునగార్ సైదులు,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ చింతల బజార్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

హుజూర్ నగర్ జూన్ 27 నిజం చెపుతాం న్యూస్ టీవీ, ఫ్రిజ్, గ్యాస్, తినే బియ్యం సహా ఇంట్లో వస్తువులన్నీ దగ్ధంలలో దీబో మంటున్న కుటుంబ సభ్యులుఆదుకోవాలని వేడుకోలు హుజూర్ నగర్ పట్టణంలోని చింతల బజార్ లో నివాసం ఉంటున్న బానోతు శంకర్ నాయక్- బానోతు విజయ దంపతులు వారి 3 పిల్లలతో నివాసం ఉంటున్నారు. రోజు మాదిరిగానే శంకర్ దంపతులు పిల్లలను తీసుకొని ఇంటికి తాళం వేసి కూలిపనులకు వెళ్లారు. శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో శంకర్ నాయక్- ఇంట్లో నుండి పొగలు మంటలు రావడం గమనించిన చుట్టుపక్కల ఇంట్లో వాళ్ళు శంకర్ కు ఫోన్ చేసి మీ ఇంట్లో నుండి మంటలు పొగలు వస్తున్నాయి లోపల ఏదో అగ్నిప్రమాదం జరిగి ఉండొచ్చు అని తెలపడం తో హుటా హుటిన శంకర్ దంపతులు ఇంటికి వచ్చి తాళం తీసి చూడటం తో ఇంటి లోపల ఉన్న వస్తువులు అన్ని మంటల్లో కాలిపోయి బొగ్గు అయినాయి. స్థానికుల సహాయంతో ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి వస్తువులు కాలిపోయినట్లు గుర్తించి కరెంట్ ఆఫ్ చేసి మంటలు ఆర్పారు. ఇంట్లో టీవీ ఫ్రిజ్



గ్యాస్ సిలిండర్ తినే బియ్యం ఆధార్ కార్డులు, బ్యాంక్ పుస్తకాలు, దాచుకున్న 10 వేల రూపాయల నగదు, కట్టుకునే బట్టలు సహా అన్ని కాలిపోయి బూడిద అయినట్లు బాధితులు శంకర్ నాయక్ తెలిపారు. రోజు పనికి పోతేనే మా జీవనం గడుస్తాదని, షార్ట్ సర్క్యూట్ అయ్యి వస్తువులు కాలిపోయినాయని మా కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# హుజూర్ నగర్ సీఐ ,మఠంపల్లి పోలీసులను అభినందించిన ఎస్పీ

హుజూర్ నగర్ జూన్ 27 నిజం చెపుతాం న్యూస్ జైలు శిక్ష అనుభవిస్తూ పెరోల్ పై వచ్చి ఆరు సంవత్సరాలుగా తప్పించుకుని పరారీలో తిరుగుతున్న ఖైదీని అరెస్టు చేసిన కేసులో హుజూర్నగర్ సిఐ చరమందరాజు ను, మఠంపల్లి పోలీసులను, జిల్లా ఐటికోర్ సిబ్బందిని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అభినందించారు. ఈ మేరకు ఐజి కార్యాలయం నుండి వచ్చిన మెరిటోరియస్ సర్వీస్ రివార్డును సీఐ చరమంద రాజు కు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమంగా విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బందికి అందించే రివార్డులలో అత్యుత్తమైనది మెరిటోరియస్ సర్వీస్ రివార్డ్. అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు



# సర్వరోగ నివారిణిగా - స్వచ్ఛమైన కల్లు

## - ఎక్సైజ్ సూపర్డెంట్ మల్లారెడ్డి



కోటగిరి, నిజం చెబుతాం (27జున్): సర్వ రోగ నివారిణిగా స్వచ్ఛమైన ఈత కల్లు పనిచేస్తుందని ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ మల్లారెడ్డి పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘంని సందర్శించి 2020లో హరితహారం లో భాగంగా పెట్టిన ఈత చెట్ల పెంపకం గీత కార్మికుల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు స్వచమైన కల్లును అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ బోధన్ సీఐ భాస్కర్ రావు ఎస్సై జమీల్ డి టి ఎఫ్ ఎస్ ఐ విలాస్ కుమార్ ఎక్సైజ్ సిబ్బంది సుదర్శన్ శ్రీనివాస్ చంద్రశేఖర్ శ్రీవిద్య సుమలత మహేష్ మరియు కోటగిరి టిసిఎస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్ ఉపాధ్యక్షులు ఆర్ అరుణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి విట్టల్ గౌడ్ గౌడ సంఘం నాయకులు డిసీధర్ గౌడ్ గంగ ప్రసాద్ గౌడ్ గీత కార్మికులు ఎం శ్రీనివాస్ గౌడ్ ఏ శ్రీనివాస్ గౌడ్ సుదర్శన్ గౌడ్ ఎం సాయిబాబా గౌడ్ కృష్ణ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ సి అశోక్ రెడ్డితో బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జూన్ 27(నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఎస్ సీ అశోక్ రెడ్డితో కలిసి డివిజన్లోని పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించడం జరిగింది. బ్యాంక్ కాలనీ లో 70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులకు పెద్ద పెద్ద బండ రాళ్లు రావడంతో పనులు మెల్లగా సాగుతున్నాయని త్వరత గతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. అదేవిధంగా మల్లికార్జున్ నగర్ కాలనీలో హైకోర్టు కాలనీ నాచారం చెరువు నుంచి వచ్చే స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ తరచుగా మ్యాన్ హోల్స్ పొంగుతున్నదని, ఇళ్లల్లోకి నీళ్లు చేరుతున్నాయని, ప్రత్యామ్నాయ మార్గం ద్వారా చెరువు నీళ్లు ఇళ్లల్లోకి రాకుండా చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల ఈ ఈ హరిలాల్, డి ఈ వెన్నెల గౌడ్, ఏ ఈ రాధిక టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు ,ఫారూఖ్, అశోక్ చారి, సుందర్,షఫీ, సంతోష్, సంతోష్ రెడ్డి, ఆటో బాలు, శ్యామ్,బంటి గౌడ్ బాలు మొదలగువారు పాల్గొన్నారు

# ప్రగతి నగర్ కాలని సమస్యలు తప్పక పరిష్కరిస్తా

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 27 (నిజం చెపుతాం) రామంతపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ లో నెలకొన్న సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసంలో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారుకాలనీ ప్రధాన సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ రోడ్స్ , స్ట్రం వాటర్ డ్రైనేజీ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి గారు, వెంకట్ రావు, కృష్ణమూర్తి, బుచ్చిరెడ్డి, జగదీశ్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# షామీర్పేట నర్సింహా రెడ్డి భౌతికకాయానికి ఎంపీఆర్ నివాళి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 27 (నిజం చెపుతాం) ఉప్పల్ కు చెందిన షమీర్పేట్ నర్సింహా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి నర్సింహా రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. షమీర్పేట్ నర్సింహా రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

# కృష్ణ గోదావరి నది జలాలలో న్యాయం జరిగే అంత వరకు పోరాటం

## - ఇరిగేషన్ శాఖ పై గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సంవత్సరానికి 16000 కోట్ల మిత్తి కడుతున్నాం

## - రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది





పాలకవీడు జూన్ 27 నిజం చెపుతాం న్యూస్ ఎత్తి పోతల పథకాల పనులు వేగవంతంగా, నాణ్యతగా జరగాలి.....జానపాడు, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పూర్తి అయితే పాలకీడు మండలం సస్యశ్యామలం అవుతు సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది....... రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కృష్ణ, గోదావరి జలాల పంపకంలో గత పాలకుల అశ్రద్ధ వల్ల తెలంగాణ రైతాంగానికి అన్యాయం జరిగిందని దానిని సరి చేసేందుకు మేము పోరాడుతున్నామని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పాలకీడు మండలం పాలకీడు మండలం జానపాడు గ్రామంలో కృష్ణ నది పై నిర్మిస్తున్న జవహర్ జానపాడు లిఫ్ట్ ఇరిగేషన్,బెట్టేతండా గ్రామంలో మూసీనది పైన నిర్మిస్తున్న బెట్టేతండ స్కీం పనులను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకులు పదేళ్ల నిర్లక్ష్యం చేయటంతో కృష్ణ నదిలో 811 టి యమ్ సి లలో ఆంధ్ర కి 599 టి యమ్ సి లు, తెలంగాణాకి 299 టి యమ్ సి లకి వ్రాత పూర్వకంగా ఒప్పుకున్నారని కానీ మేము వచ్చాక నది పరివాహక ప్రాంతం,ఆయకట్టు, జనాభా ను పరిగణనలోకి తీసుకొని నీటి కేటాయింపులు చేయాలనీ పోరాడుతున్నామని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడి హట్టి వద్ద 38000 కోట్లతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ ని ప్రారంభిస్తే కమిషనలకి కక్కుర్తి పడి లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం పేరుతో నిర్మిస్తే మూడేళ్ళకే కూలిపోయిందని అదే తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్ట్ నిర్మిస్తే 62000 కోట్ల రూపాయలు మిగిలేవి అని వాటితో ఎస్ ఎల్ బి సి, డిండి, పాలమూరు రంగారెడ్డి, భీమా, నెత్తంపాడు, కోయిల సాగర్, దేవాదుల, సీత రామ సాగర్, గౌరెల్లి, లాంటి ప్రాజెక్టు లు పూర్తి అయి నేడు తెలంగాణ సస్యాశ్యామలం అయ్యేదన్ని కానీ ఇరిగేషన్ శాఖపై వారు చేసిన తప్పిదాల వల్ల నేడు మేము 16000 కోట్ల రూపాయలు వడ్డీ చెలిస్తున్నామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి 27,500 కోట్లు, సీతారామ ప్రాజెక్ట్ 10,000 కోట్లు ఖర్చు చేసిన ఒక ఎకరం కొత్త ఆయకట్టు లోకి తీసుకొని రాలేదని అన్నారు. మేము ప్రభుత్వం ఏర్పాటు చేసాక ముఖ్యమంత్రి, నేను నీటిపారుదల శాఖ లో జరిగిన తప్పిదాలను ఒక్కొకటి సరి చేసుకుంటూ కాళేశ్వరం నీరు ఇవ్వకున్నా తెలంగాణ లో ఖరీఫ్, రభీ సీజన్ లలో కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పడించి దేశం లోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని అలాగే ముందస్తుగా రైతు లకి పెట్టుబడి కొరకు 9 రోజులలో 9000 కోట్లు రైతు భరోసా కింద వేయటం జరిగిందని తెలిపారు. జవహర్ జానపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన వేగవంతంగా, నాణ్యత పాటిస్తూ పూర్తి చేయాలని మంత్రి కాంట్రాక్టర్ ని ఆదేశించారు. పనులు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయని ఇప్పటికే మూడు సార్లు సందర్శించిన పనులలో పురోగతి లేదని కాంట్రాక్టర్ పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు జానపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను 302 కోట్ల రూపాయలతో నిర్మించటం జరుగుతుందని దీని ద్వారా అలింగాపురం,రాఘవపురం, బొత్తలపాలెం, కోమటికుంట,మీగడం పాడు తండా, చెరువు తండా, హనుమాయగూడెం,పాలకీడు, సజ్జాపురం, నాగిరెడ్డి గూడెం గ్రామాలలోని 10,000 ఎకరాలకి సాగునీరు అలాగే జానపాడు చెరువు కి నీరు అందించటం జరుగుతుందని తెలిపారు. డిజైన్ లో ఏమైనా మార్పులు ఉంటే సి డి ఓ(సర్కులర్ డిజైన్ ఆపరేషన్) సి ఈ ద్వారా చేసుకోవాలని కాంట్రాక్టర్ కి సూచించారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పైప్ లైన్ పనులు ఒకే సారి నిర్మించి త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులో కి తీసుకొనిరావాలని సూచించారు. తదుపరి 33.83 కోట్లతో నిర్మించే బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు పరిశీలించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా బెట్టేతండా, సజ్జాపురం, పాడియా తండా ల గిరిజన రైతులకి చెందిన 2041 ఎకరాలు ఆయకట్టు సాగులోకి రావటం జరుగుతుందని తెలిపారు. అలాగే మూసి నదిలో నీరు ఉండేలా 10.50కోట్ల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మిస్తున్నామని తెలిపారు. పనులు వేగవంతంగా, నాణ్యత పాటిస్తూ పూర్తి చేసి సెప్టెంబర్ నాటికి నీరు అందించాలని కాంట్రాక్టర్ కి, అధికారులకి మంత్రి ఆదేశించారు. జానపాడు, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పూర్తి అయితే పాలకీడు మండలం సస్యశ్యామలం, సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్పి నరసింహ, సి డి ఓ సి ఈ ,ఆర్డివో శ్రీనివాసులు,ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఎస్ ఈ శివ ధర్మ తేజ, డి ఈ నవికాంత్, హరి కిషోర్,ఏఈ సతీష్ కాంట్రాక్టర్ శ్రీనివాస్,హన్మంత్ రామ్, నాగరాజు,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమాజం అభివృద్ధి...





## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్ జూన్ 27 నిజం చెపుతాం న్యూస్నిరుపేద విద్యార్థులు చదువుకునేందుకు మౌలిక వసతులు కల్పన హుజుర్నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచుతా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల టాపర్లకి గోల్డ్ మెడల్ 7.25 కోట్లతో జూనియర్ కళాశాల, 4.65 కోట్లతో డిగ్రీ కళాశాలలకి శంకుస్థాపన రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమదా ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు శుక్రవారం హుజుర్నగర్ లో 7.25 కోట్లతో నిర్మాణ చేయనున్న నూతన జూనియర్ కాలేజీ, 4.65 కోట్లతో నిర్మాణం చేయనున్న డిగ్రీ కాలేజీ భవనాలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గం లో ఉన్నత వర్గాల పిల్లలు ఉన్నత విద్యలు ఎలా అభ్యసిస్తారో నిరుపేదల పిల్లలకు కూడా అదేవిధంగా ఉన్నత విద్య అభ్యసించడానికి మౌళిక వసతులు కల్పించేందుకు జూనియర్,డిగ్రీ కళాశాలలకు నూతన భవనాలను మంజూరు చేయడం జరిగిందని అందుకుగాను రూ11.90 కోట్లు కేటాయించడం జరిగినదని మంత్రి అన్నారు. ప్రపంచంలో విద్య కంటే గొప్ప విషయం మరొకటి లేదని అందుకుగాను తనవంతుగా కృషి చేస్తానని నియోజకవర్గంలోని కళాశాలలకు, పాఠశాలలకు ఎల్లవేళలా నా సహకారం ఉంటుందని, పిల్లలకు సరైన విద్య అందిస్తే వారి జీవితంలో వెలుగు నింపి, వారి జీవితానికి తోడు కల్పించిన వారం అవుతామని అన్నారు. డిగ్రీ జూనియర్ కాలేజీలకు ఆరు లక్షల రూపాయలతో కంప్యూటర్లు, ప్రింటర్లు అందించడం జరిగినదని అలాగే మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కాలేజీ లకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అందుకుగాను భవనాలకు మరమ్మతులు జరిపిస్తానని, జంబో ఫ్యాన్లు, కంప్యూటర్లు, ప్రింటర్లు మంజూరు చేపిస్తానని అలాగే మంచినీటి సదుపాయం కల్పనకు కొత్త ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేపిస్తానని మంత్రి అన్నారు. నేను కళాశాలలో చదువుకోలేదని అలాంటి కళాశాల జీవితం అనుభవించాలని నాకు ఎప్పటినుంచో కోరిక ఉండేదని 16 సంవత్సరాలకే మిలటరీలో చేరి మిలిటరీ స్కూల్లో గ్రాడ్యుయేట్ పూర్తి చేశానని ఆ తరువాత యుద్ధ విమాల పైలెట్ శిక్షణ తీసుకొని చైనా, పాకిస్తాన్ బోర్డర్ లో పనిచేసీ మిగ్ 21, 23 యుద్ధ విమానాలు నడిపానని మంత్రి అన్నారు. జూనియర్ డిగ్రీ కళాశాలలో టాపర్ విద్యార్థులకు నా యొక్క వ్యక్తిగత నిధుల నుండి గోల్డ్ మెడల్ అందిస్తానని అందుకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదివి హుజూర్నగర్ నియోజకవర్గన్ని విద్యలో ముందు ఉంచాలని అన్నారు. రాష్ట్రంలో హుజూర్నగర్ నియోజకవర్గంలో రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు రాబోవు కాలంలో మరిన్ని అందిస్తానని పేదలకు సన్న బియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ మంత్రిగారి కృషి వలన హుజూర్నగర్ నియోజకవర్గంలో త్రాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, రెసిడెన్షియల్ కళాశాలలు, జూనియర్ కళాశాలలు ఏర్పాటులో ముందు వరుసలో ఉన్నామని, పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో నూటికి నూరు శాతం అమలు చేస్తున్నామని అందుకు కృషి మరువలేనిదని అన్నారుఈ కార్యక్రమం ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఇ డబ్ల్యూ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. శైలజ, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డిప్యూటీ ఇంజనీర్ రమేష్, జూనియర్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ జి. శ్రీనివాస్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రామారావు, మైనారిటీ రిజిస్ట్రేషన్ కాలేజీ ప్రిన్సిపాల్ రహన బేగం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బిసి రిజర్వేషన్లు తెల్చాకే ఎన్నికలకు వెళ్ళాలి..

## - బిసిలను మోసం చేస్తే సహించేది లేదు.

## - బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ.

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 27 ( నిజం చెపుతాం)స్థానిక సంస్థల ఎన్నికలలో కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లు తెల్చాకనే ఎన్నికలకు వెళ్లాలని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కోర్టు తీర్పును సాకుగా చూపి 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు పోతే సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయ కుండా బిసిలను మోసం చేస్తున్నదని అన్నారు. వాస్తవానికి రాష్ట్రాలకు ప్రత్యేక హక్కుల ను రాజ్యాంగం కల్పించిందనీ ఆర్టికల్ 15(4), ఆర్టికల్ 16 (4)ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు లేదా, ఇతర సామా జిక వర్గాలకు తగిన ప్రాతిని ధ్యం లేదని భావిస్తే వారికి సరైన ఆధారాలను గుర్తిస్తే ( జనాభా లెక్కలు ఇతర శాస్త్రీయమైన ఆధారాలు) రిజర్వేషన్లు కల్పించవచ్చునని అన్నారు. రాష్ట్రంలో కుల గణన ద్వారా ఇప్పుడు సరైన ఆధారాలు జనాభా లెక్కలు శాస్త్రీయంగా తేలాయి కాబట్టి నిశ్చితంగా రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు అమలుపరచవచ్చన్నారు. అలాగే ఆర్టికల్ 242 ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు రిజర్వేషన్ల విష యంలో రాష్ట్రాలకు సంపూర్ణ అధికారాలు ఉన్నా యన్నారు. 73వ రాజ్యాంగ సవరణ చట్టం (1992 ) ఆర్టిక ల్ 243 (ఓ) ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల వ్యవహారం కోసం నియోజకవర్గాల ఏర్పా టు నియోజకవర్గాల రిజర్వేష న్లు వాటికి సంబంధించిన వివా దాలను న్యాయస్థానా లలో సవాలు చేయకూడదు అనే నిబంధన చేర్చారనీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంటే రాష్ట్రంలో తక్షణ మే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అది ఇష్టం లేకనే కుంటి సాకులు చెబు తూ బాల్ ను ఢిల్లీ మీదికి నెట్టి డ్రామాలాడుతుందన్నారు. కేవలం బిజెపిని బదనాం చేయా లని రిజర్వేషన్లు అమలు చేసేందుకు వీలున్నా అమలు చేయకుండా బిసిలను మోసం చేస్తున్నదని విమర్శిం చారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు వెళితే బిసిలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# శ్రీ శైలం గౌడ సత్రం సమస్యలు పరిష్కారానికి ఈఓ ఎం శ్రీనివాస్ రావు హామీ

**- శ్రీ శైలం ఎమ్మార్వో శ్రీనివాస్ ని కలిసిన కమిటీ సభ్యులు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 27 ( నిజం చెపుతాం ) శ్రీశైలం గౌడ సత్రం కమిటీ దాతలు గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గురువారం శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం శ్రీనివాస్ రావు ను వారి కార్యాలయంలో శ్రీ శైలం గౌడ సత్రం సమస్యలపై పై కలవడం జరిగినది. గత పది సంవత్సరాల నుండి అక్కడ ఎదుర్కొంటున్న సమస్యలు కొన్ని సమస్యలను వివరించడం జరిగినది. సమస్యలను విన్న ఈవో మాట్లాడుతూ గౌడ సత్రం ఎదుర్కొంటా సమస్యలు సత్రం కి సంబంధించిన డబ్బులు విషయంపై పూర్తి అవగాహన ఉన్నదని, అట్టి విషయం పై రెండు వర్గాల గౌడ పెద్దలు సత్రం సభ్యులు పలుమార్లు తనను కలిశానారని గుర్తు చేశారు, 15 రోజుల లో గౌడ సత్రం సమస్యను పరిష్కరించే దిశగా తన వంతు ప్రయత్నం చేస్తానని తన వద్దకు ఈ సమస్యను తీసుకు వచ్చిన ఇరు వర్గాలను శ్రీ శైలం గౌడ సత్రానికి 15 రోజుల్లో పిలిపించి ఈ వర్గాలతో చర్చించి సమస్యను పరిష్కరించే విధంగా తన పరిధిలో ఉన్న శ్రీశైలం గౌడ సత్రం సమస్యను పరిష్కరిస్తానని, ఈ సమావేశానికి సంబంధించిన పత్రికా ప్రకటన ఇచ్చి సమావేశాన్ని నిర్వహిస్తానని హామీ ఇచ్చారు, కమిటీ సభ్యులు దాతలు ఈవో చెప్పిన విషయాలను మర్యాద పూర్వకంగా అంగీకరించి ఈవో పెట్టబోయే సమావేశానికి సత్రం కమిటీ సభ్యుల పూర్తి మద్దతు సహకారం ఉంటుందని ఈవో కు చెప్పడం జరిగినది. శ్రీశైలం ఎమ్మార్వో శ్రీనివాస్ ని కలిసిన గౌడ సత్రం కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్న వారు జి మల్లికార్జున గౌడ్ అనురాధ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనురాధ గౌడ్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేన రాష్ట్ర తీగల రామన్న గౌడ్ నవ సంఘర్షణ సమితి జాతీయ నాయకులు లింగస్వామి గౌడ్ చండిక గౌడ్ పంజాల రాజకుమారి గౌడ్ నటి గాయని, పద్మా గౌడ్ అరుణ అపర్ణ గౌడ్ నితీష్ బాబు అశోక్ శ్రీనివాస్

# సమగ్రకుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి:

**- టీఎస్ యుటిఎఫ్, భద్రాచలం.**



భద్రాచలం జూన్ 27 (నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని మండల తహశీల్దార్ డి.జగదీశ్వర ప్రసాద్,కి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నెలలో ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలో 25 మంది ఉపాధ్యాయులు సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్నారని, ఆ సమయంలో 5 రోజులు ప్రభుత్వ సెలవు దినాలలో పనిచేసిన కాలానికి గాను సిసిఎల్ ఎస్. మంజూరు నిమిత్తం అవసరమైన అటెండెన్స్ సర్టిఫికెట్ లను ఇప్పించాలని మండల తాసిల్దార్,ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రమేష్ చంద్, సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, మండల కార్యదర్శి సైదులు, సీనియర్ ఉపాధ్యాయులు శ్యాంసుందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నారాయణపేట జిల్లా పరిధిలోనీ మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 27 ( నిజం చెపుతాం) తేదీ 27-06-2025 సాయంత్రం 8:00 గంటల నుండి 29-06-2025 ఉదయం 8:00 గంటల వరకు, మొత్తం 36 గంటలపాటు నీటి సరఫరా నిలిపివేయడం అయినది ఎందుకనగా మన్యంకొండ నుండి నారాయణపేటకు పోయే మార్గంలో మరికల్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పై రెండు చోట్ల లీకేజీలు ఏర్పడిన నందున లీకేజీ చెందిన పైపులను తీసి, కొత్త పైపులు అమర్చాల్సిన అవసరం ఉన్నందున నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుందిఈ మరమ్మత్తుల పనుల ప్రభావం వల్ల మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరఫరా అయ్యే క్రింద తెలిపిన ప్రాంతాలకు నీరు అందుబాటులో ఉండదు:దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాలు దేవరకద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద లకు పూర్తిగానూ కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మండల పాక్షికం గాను నీటి సరఫరా నిలిపివేయడం జరిగింది. మక్తల్, దేవరకద్ర మరియు నారాయణపేట జిల్లా మొత్తంగా 245 గ్రామాలు మరియు 3మున్సిపాలిటీలు ఈ ప్రభావిత పరిధిలోకి వస్తాయి.కావున ప్రజలందరూ సహకరించగలరని మనవి.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.25 వేల రూపాయలు విరాళం

**- గంజికుంట్ల వెంకన్నను సన్మానించిన ఎస్ఐ పి. సంతోష్**




పాలేరు, జూన్ 27 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం, చెన్నారం గ్రామంలో భద్రత పరిరక్షణలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రముఖ దినపత్రిక ప్రజావేదిక సీఈఓ గంజికుంట్ల వెంకన్న రూ.25,000 విరాళాన్ని అందించారు. తానే స్వయంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఈ మొత్తాన్ని ఎస్ఐ పి. సంతోష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై పి. సంతోష్ మాట్లాడుతూ, "గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు కీలకంగా మారాయి. ఇవి నేరాల నివారణకు తోడ్పడతాయి. ఒక సీసీ కెమెరా వంద మంది కానిస్టేబుళ్ల పని చేస్తోంది. ఇది ఏడాది పొడవునా, 24 గంటలూ నిఘా చేస్తూ ప్రజల రక్షణలో భాగస్వామ్యమవుతోంది," అని తెలిపారు.అంతేకాకుండా, "వెంకన్న లాంటి వారు ముందుకు రావడం అనందకరం. ప్రతి ఒక్కరూ తమ గ్రామ భద్రత కోసం ఈ విధంగా చొరవ చూపాలని కోరుతున్నాను" అని ఎస్ఐ పి. సంతోష్ పిలుపునిచ్చారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం ఇచ్చిన గంజికుంట్ల వెంకన్నను ఎస్సై ఘనంగా సన్మానించారు. గ్రామ భద్రతపై ఆయన చూపిన చొరవ ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎస్కే ఖాసీం, చెన్నారం పీఏసీఎస్ చైర్మన్ చింతనిప్పు సైదులు, మాజీ సర్పంచ్ ఎస్కే మస్తాన్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు గంజికుంట్ల వెంకన్నను అభినందించారు.

# పోలీస్ జాగిలాల నూతన గదులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.





నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 27 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కేంద్రంలోని పత్తి బజార్ లో ఉన్న పాత పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన పోలీస్ జాగిలాల నూతన గదులను (డాగ్ కెనాల్) ను శుక్రవారం పూజ కార్యక్రమం నిర్వహించి ఎస్పీ యోగేష్ గౌతమ్ డాగ్ స్కాడ్ ఇంచార్జ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ రెడ్డిచే ప్రారంభింప చేశారు. అనంతరం పోలీస్ జాగిలాలు ఎస్పీ కి గౌరవ వందనం చేశాయి. ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ గా మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో పోలీస్ జాగిలాల సౌకర్యార్థం నూతనంగా 6 గదులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పోలీస్ జాగిలాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధునాతనంగా గదులను నిర్మించడం జరిగిందని ఈ సదుపాయాల ద్వారా పోలీస్ భద్రత మరియు సామాజిక సేవా సామర్థ్యం పెరుగుతుందని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పోలీస్ జాగిలాలు పేలుడు పదార్థాలు కనుగొనడం, మర్డర్ కేసులను, మాదకద్రవ్యాలను చేదించడంలో దిట్ట అని తెలిపారు. కేసుల ఇన్వెస్టిగేషన్లో పోలీస్ జాగిలాల సేవలను జిల్లా పోలీసులు వినియోగించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పోలీస్ జాగిలాలకు ప్రతిరోజు వ్యాయామం చేపిస్తూ మెను ప్రకారం సరైన డైట్ పాటిస్తూ ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి. రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, ఆర్ ఐ. నరసింహ, సీఐ. శివ శంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, శివ శంకర్, మద్దయ్య జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# కుసిని కార్తీక్ అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం



భద్రాచలం జూన్ 27 (నిజం చెపుతాంన్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అంబేద్కర్ సెంటర్లో కుసిని కార్తీక్ అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్రాజ్, పాల్గొని ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి మాట్లాడుతూ ఈ యొక్క దేశానికే రాజ్యాంగాన్ని అందించినటువంటి ఓ గొప్ప మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్సి విగ్రహాన్నీ స్థానిక మాజీ శాసనసభ్యులు పోదాం వీరయ్య, తెప్పించి ఒక సంవత్సరకాలం అయినా ఇంకా అంబేద్కర్ సెంటర్లో విగ్రహా స్థాపనకు ఇన్ని అడ్డంకుల ఇంత అవమానమా దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి అయినటువంటి అంబేద్కర్, విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకట్ రావు,మరియు మాజీ శాసనసభ్యులు పోదెం వీరయ్య,ఈ ఇరువురు కలిసి అంబేద్కర్ సెంటర్లో ఆ యొక్క మహనీయుడు విగ్రహాన్ని ప్రత్యేక చొరవ తీసుకొనీ ఓ పండగలా జరిపి భద్రాచలం పట్టణంలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా విగ్రహాన్ని స్థాపించాలని ఆ మహానీయుడు విగ్రహా స్థాపన కొరకు సంఘాలన్నీ మూకుమ్మడిగా ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ కోరుతా ఉన్నాం ఈ యొక్క కార్యక్రమంలో బర్ల రామకృష్ణ చీకటి దసింబాబు దామళ్ళ సత్యం బర్ల భవాని అల్లాడి సుహాసిని శ్యాము వీరబాబు తుమ్మల రాణి శిరీష సత్యవతి అరుణ కార్తిక్ కొంగ దిలీప్ సామేలు సామి ఏసు శాంతి రాజు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించండి

**- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. డి కుతుబ్**




భద్రాచలం జూన్ 27 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న యువత ఉద్యమించాలని ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి కూతుబ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో చేపట్టబోయే అమెరికా రాయబార కార్యాలయం ముట్టడి గోడపత్రికలను కలిసి విడుదల చేశారు. జూలై రెండవ తేదీన అమెరికా రాయబార కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ కార్యక్రమానికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు. దేశాన్ని తిరోగమన దిశగా తీసుకెళ్లే మోడీ విధానాలను ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ ప్రతిష్టతను సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే విధంగా మోడీ చర్యలు ఉన్నాయని ఆరోపించారు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరిస్తుంటే మౌనం వహించడం కని ప్రశ్నించారు. ఈ చర్యలను ఖండిస్తూ ఏఐఓఎఫ్ పిలుపునిచ్చిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుతుబ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైబు ఉదయ్ చేతన్ ప్రణీత్ పాల్గొన్నారు.

# పాలేరు రిజర్వాయర్ వద్ద సాగర్ ఎడమ కాలువ ఈటి నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి





**- తెలంగాణ రైతు సంఘం**
**- కాలం నెత్తి మీదకు వచ్చిన ఈటి నిర్మాణం పూర్తి చేయలేదు**
**- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

పాలేరు జూన్ 27 (కుసుమంచి) (నిజం చెపుతాం న్యూస్) పాలేరు రిజర్వాయర్ దిగువు భాగాన సాగర్ ఎడమ కాలువ ఈటి నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాది నేని రమేష్, బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా బృందం గత ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు శిథిలమైన ఈటి పును నిర్మాణం పనులు పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత సెప్టెంబరులో మట్టి కట్టలు పోసి సాగు నీరు సరఫరా చేశారు అని ఏప్రియల్ 15 సాగర్ జలాలు సరఫరా నిలుపుదల చేసిన ప్రభుత్వం కనీసం రెండు నెలల పది రోజులు అవుతున్నా ఈటి నిర్మాణం పూర్తి చేయలేదు అని అన్నారు, ప్రభుత్వం ఆలస్యం గా టెండర్లు పిలవడం మూలం గా నిర్మాణం అలస్యం అవుతుంది అని అన్నారు. గత సెప్టెంబర్ లోనే ఈటీ నిర్మాణం శాశ్వత ప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించినప్పుడు టెండర్ల ప్రక్రియ ఎందుకు ఆలస్యం జరిగిందని వర్షాకాలం సీజన్ ప్రారంభమై జిల్లాలో వరి నాట్లు ప్రారంభమై సాగర్ జలాలు సరఫరా చేయాల్సి న సమయం లో ఈటి పనులు మొదలు పెట్టడం సరికాదని అన్నారు. జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ, నాగార్జున సాగర్ పైన ఉన్న ప్రాజెక్టులకు భారీ వరద వస్తున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు కు సాగు నీరు అందించేందుకు ఈటి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు బిక్కసాని గంగాధర్, చింత నిప్పు చలపతిరావు, దుగ్గి కృష్ణ, తూళ్లూరు నాగేశ్వరరావు, మల్లెల సన్మధరావు, తోటకూర రాజు, చెరల రాధాకృష్ణ, వేన్ను ఉపేందర్, దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, వజ్జా రామారావు, సంక్రాంతి పురుషోత్తం, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న భద్రాచలంలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు

రేపు అనగా భద్రాచలం జూన్ 27 (నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:శనివారం ఉదయము 8.00 గంటలకు జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించబడును. ఈ ఎంపికలు 10, 12 మరియు 14 సంవత్సరాల లోపు బాల,బాలికలకు 60 మీటర్లు పరుగు పందెం, స్టాండింగ్ బ్రాడ్జామ్, లాంగ్ కిచౌలిన్ అంశాలలో ఎంపికలు ఉంటాయిఈ ఎంపికలలో ప్రతిభ చూపిన వారికి జులై ఆరవ తేదీ హనుమకొండలో జరుగు రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు పంపుతామని కావున జిల్లాలోని అథ్లెట్లు ఈనెల 28న ఉదయం 8 గంటలకు అథ్లెటిక్స్ కోచ్ గిరిప్రసాద్ కు రిపోర్ట్ చేయగలరు వివరాలకు 8522067157 సంప్రదించగలరు.

# రామాలయ సమీపంలోనీ నడి వీధిలో గో మాత ఘోష..



భద్రాచలం జూన్ 27 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మా అమ్మ ఎవరో తెలీదు సాధారణంగాయజమానులు లేకుండా మేము ఉండము, ఉండలేము.నా అదృష్టం ఏమిటంటే పవిత్ర పుణ్యక్షేత్రం అయిన భద్రాచలంలో పుట్టడం.నాతోటి సంతతి తో ఇటు రామయ్య, అటు కృష్ణయ్య రెండు గుడుల మధ్య తిరుగుతూ ఇక్కడి వారు పెట్టె ఆహారంతో బ్రతుకుతున్నాను. ప్రకృతిలోని సృష్టి ధర్మంలో నేను తల్లిని అయ్యాను.నెలలునిండుతున్నాయి దేవుని సన్నిధిలోనే జీవితాన్ని గడుపుతున్నాను.తొమ్మిది నెలలు నిండాయి, ప్రసవ సమయం దగ్గిర పడింది, నొప్పులు వస్తున్నాయి. నొప్పులు వచ్చినా అంబా..అని అరవడం కనలేకపోతె ఏడ్వడం మాకు రాదు.క్షణాలు దగ్గిర పడుతున్నతున్నాయి, మాకు చాటు లేదు, ఉండడు.. ఉదయం 7 గంటలు దాటింది. నేను నల్లగా వున్న ఆ దేవుళ్ళ దయ వల్ల అందరూ ఆదరించే, ఇష్టపడే తెల్లని పండంటి రోడ్డు మీదే బిడ్డని కన్నాను.ప్రసవించిన తరువాత సహజంగా మాయ బయటకు వచ్చేసింది. న దురదుష్టమో ఏమో మాయతో పాటు మేయ కూడా బయటకు వచ్చిసి లేవలేని స్థితిలో వున్న నన్ను చుసిన చుట్టూ పక్కల వారు 1962 ప్రభుత్వ సంచార పశు వైద్య వాహనానికి కాల్ చేస్తే వారు వచ్చి, ఇంజెక్షన్స్ చేసి బయటకు వచ్చిన మేయను మళ్ళీ లోపలికి పంపి తాళ్ల సహాయంతో మళ్ళీ బయటకు రాకుండా తాళ్లతో కట్టేసారు. నా దురదుష్ట మో ఏమో మళ్ళీ బయటకు వచ్చి, రక్తం కారి పోతోంది. అక్కడి వారికి ఏంచేయాలో తేలిక మళ్ళీ డాక్టర్ ను సంప్రదిస్తే నిలబడితేనే మేయర్ బయటకు రాదు అన్నసారు.. నేను నిలబడలేని స్థితిఈలోగా సమాచారం తెలుసుకున్న ఎస్ పి సి ఏ మెంబెర్ నా దగ్గరకు వచ్చి పరిస్థితిని గమనించి పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన నలుగురు వైద్యం సిబ్బంది వచ్చి స్థానికుల సహకారంతో మళ్ళీ మేయను లోపలికి పంపి బయటకు రాకుండా కుట్లు వేశారు. తీవ్ర రక్తస్రావసం అయి రొడ్డంతా రక్త శిఖమైందిమధ్యాహ్నం మూడు గంటలు అయ్యింది. నా గురించి అక్కడి వారు చర్చించుకొని నన్ను నా బిడ్డను మనసున్న మారాజు తన ఆటోలో పాల్వంచ లోని అన్నపూర్ణ గోశాలకు తరలించారు.. నన్ను రక్షిచ్చాము అని హాయిగా భద్రాచలం వారు ఊపిరి పీల్చుకున్నారు. శర్మ చేతుల్లో నా బిడ్డను పెట్టి గురువారం ఉదయం 1:20 ఊపిరి వదిలాను.నన్ను కాపాడడం కోసం ఎన్ని ప్రయత్నానాలు చేసిన ప్రతి ఒక్కరికి ఋణం పడి వుంటాను. అడవిలో ఎన్నో మూగ జీవాలు బిడ్డల్ని కంటూనే ఉంటాయి వాటికి మరణం శాతం ఉండడు. ఇక్కడ ఉండడానికి కారణం మీరు తిని వదిలేసిన ఆహారాన్ని క్యారీ బ్యాగ్స్ లో బయటకు పడేస్తే కవర్ నుండి తెరుచుకొని తినలేని మేమే ఆకలితో కవర్ తో సహ తినేస్తాము, ఇంట్లో బియ్యం మిగిలిపోతే పుచ్చిపోయే వాటిని పడేయడం ఎందుకు అని మా మొఖాన పడేస్తారు.. ఇలాంటి ఆహారం విషయం అని డాక్టర్స్ అంటుంటారు. మాకు అన్ని భాషలు అర్ధం అవుతాయి. కానీ మా భాష, ఆవేదన మీకే కాదు భగవంతుడికీ కూడా అర్ధం కావడంలేదేమో.ఇక సెలవా మరి మీ మాతను అదే మీరందరు అనే భూమాత అనే గో మతాను.. నా కథను చదివిన వారు దయచేసి జై గో మాత అని కామెంట్స్ పెట్టకండి, పెడితే అయ్యో తల్లి లేదా గో మాత అని మీ నివాళులు తెలుపగలరు.

# నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



శేరిలింగంపల్లి, జూన్ 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శనగర్, ప్రశాంతినగర్, బాపునగర్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. సీసీ రోడ్డు పనులను పరిశీలించడంతో పాటు స్థానికంగా పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ లో డ్రైనేజ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించమని బస్తీలలో డ్రైనేజీ సమస్య ఉన్న చోట ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిష్కరించాలని, ఆ తర్వాతే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసి రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెలుకురావాలని అధికారులకు సూచించారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ఆదర్శ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్, నర్సింహారెడ్డి, రమేష్, అశోక్, పవన్ దుర్గా మాత టెంపుల్ కమిటీ మెంబర్స్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ఆధ్వర్యంలో పిల్లలకు ఉచితంగా విద్యా సామాగ్రి పంపిణీ





శేర్లింగంపల్లి జూన్ 27 శుక్రవారం( నిజం చెపుతాం న్యూస్ ) పుల్లంపేట సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారి ఆదేశాల మేరకు అన్నమ్మయ్య జిల్లా మహిళా విభాగం వైస్ చైర్మన్ మరియు టిడిపి మండల నాయకురాలు సి. ఎస్. సౌభాగ్యవతి పుల్లంపేట మండంలోని సీతారంపేట, పెరియవరం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు అవసరమైన విద్యా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సౌభాగ్య మాట్లాడుతూ తాము గత కొన్ని సంవత్సరాలనుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈరోజు సీతారామ్ పేట మరియు పెరియవరం పాఠశాలల్లో ఉచితంగా బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిల్లు తదితర విద్యా సామాగ్రిని అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో పెరియవరం ఉపాధ్యాయులు మురళి, సుబ్బలక్ష్మి, సీతారం పేట ప్రధానోపాధ్యారాలు ఎన్. పి మాదవి గార్లు పాల్గొని సౌభాగ్యను అభినందించారు.

# ఘనంగా గంగ నీళ్ల జాతర



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా దిల్వార్పూర్ మండల్ కాల్వ గ్రామంలో శుక్రవారం నిర్మల్ జిల్లా దిలవర్ పూర్ మండల్ కాల్వ గ్రామంలో గంగ నీళ్ల జాతర ఘనంగా జరుపుకున్నారు డబ్బు చప్పులతో సన్నాయి మేళాలతో చిన్న పెద్ద ఆటపాటలతో చిందిలేస్తూ గంగానీళ్ళ జాతర ఘనంగా నిర్వహించారు ఈ సంవత్సరమైనా వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని గ్రామస్తులు గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వి డి సి కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ గ్రామాన జూలై 07న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహిద్దాం..

**- 30 ఏళ్ల పోరాటానికి అండగా ఉన్న సమాజంలోని పెద్దలను, ప్రతినిధులను సన్మానిద్దాం..**



ఇచ్చోడ 27, (నిజం చెపుతాం న్యూస్ టుడే) అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గడియార్ నగర్, ఇంద్రనగర్ మరియు మావల మండల కేంద్రంలో జెండా గద్దెల ఏర్పాట్లను పరిశీలిస్తూ పర్యటిస్తూ... ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాట్లాడుతూఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి జూలై 7 తేదీన 31 సంవత్సరాలు గడుస్తున్నాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నేతృత్వంలో 1994 జులై 7న మాదిగల హక్కుల కోసం ఉద్భవించిన దండోరా ఉద్యమం, ఎస్సీ ల వర్గీకరణ సమాజం అందించిన సంఘీభావం మద్దతుతో విజయాన్ని సాధించడం జరిగింది అదే సందర్భంలో కులం కోసం ఏర్పడ్డ సంఘమైనప్పటికీ సమాజం పట్ల బాధ్యతతో మానవీయకోణంతో ప్రభుత్వాలతో విరోచితమైన పోరాటాన్ని కొనసాగించి, ఆరోగ్యశ్రీ , వృద్ధులు వికలాంగులు వితంతువులు, పెన్షన్ల పెంపుతో పాటు, 6 కిలోల బియ్యం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను యధావిధిగా కాపాడు కోసం, మహిళలపై రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 33 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటుకై, ఇలా చెప్పుకుంటూ పోతే సమాజం పట్ల బాధ్యతతో అనేకమైనటువంటి మానవీయ కోణంతో ఉద్యమాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి దక్కింది, కావున అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు శ్రేణులు అన్ని మండలాల ఇన్చార్జీలు ఇక ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా గ్రామ గ్రామాన మండలలో జిల్లా కేంద్రంతో సహ జూలై 7న ప్రతి మాదిగ వాడల్లో పండగ వాతావరణాన్ని తలపించే విధంగా ఏర్పాట్లు ఘనంగా చేసుకోవాల్సిందిగా పిలుపునిస్తూ, అదేవిధంగా మనకు అండగా నిలిచిన అన్ని వర్గాలను సన్మానం చెయ్యాలని పిలుపునిస్తూ, 30 ఏళ్ల పోరాటంలో సమాజానికి అందించిన ఫలితాలను వివరించాలని ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తున్నాం, టౌన్ నాయకులు రాచర్ల శరత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మావల మండల అధ్యక్షులు రోడ్డ గంగన్న మాదిగ, బొల్లారపు విట్టల్ మాదిగ, కృష్ణపల్లి రాజేశ్వర్ మాదిగ, చిన్నయ మాదిగ, రోడ్డ ప్రదీప్ మాదిగ, తారే రాజేశ్వర్ మాదిగ ప్రశాంత్ మాదిగ, నాని మాదిగ తదితరులు పాల్గొన్నారు .

# వైభవంగా పూరి జగన్నాథ రథయాత్ర ...

**- జగన్నాథుని రథయాత్ర ఊరేగింపులో పాల్గొన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



షాద్ నగర్ జూన్ 27( నిజం చెపుతాం)బీ ఆర్టీసీ కాలనీలో జరుగతున్న పూరి జగన్నాథ యాత్ర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అదేవిదంగా జగన్నాథ్ స్వామి రథ చక్రాలకు పూజలు నిర్వహించి జగన్నాథ రథ యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ కౌన్సిలర్ వెంకట్ రామ్ రెడ్డి,మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు, మాజీ సర్పంచ్ యరం శేఖర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాంచందర్ బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి,దినేష్ సాగర్,కాట సుధీర్, మధు పాల్గొన్నారు..

# చేనేతకారులకు మరింత చేయూతనివ్వాలి : నటి వణ్య ఆగర్వాల్

**- శ్రీ సత్యసాయి నిగమాగమంలో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన షురూ**

సోమాజిగూడ, జూన్ 27(నిజం చెప్తాం): శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన – 2025, టాలీవుడ్ వర్ధమాన నటి వణ్య ఆగర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు.భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని వణ్య ఆగర్వాల్ అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ జూలై 2వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు

# మియాపూర్ డివిజన్ బిజెపి ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ గా దువ్వల బాలరాజు యాదవ్..



శేరిలింగంపల్లి జూన్ 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్ డివిజన్ నూతన కార్యవర్గ నియామక కార్యక్రమం మరియు వికసిత్ భారత్ లక్ష్యంపై కార్యశాల మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి అయి అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేస్తూ కార్యశాల ఈ కార్యక్రమం, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేర్లింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ పాల్గొని మియాపూర్ డివిజన్ బిజెపి ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ గా దువ్వల బాలరాజు యాదవ్ ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. శేరిలింగంపల్లి జాయింట్ కన్వీనర్ మియాపూర్ మని భూషణ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,వికసిత్ భారత్ జిల్లా కో కన్వీనర్ స్రవంతి, సీనియర్ నాయకులు మనోహర్, కుమారస్వామి, నారాయణరెడ్డి, ఆకుల మహేష్,మాణిక్యరావు నాగులు శ్రీశైలం పట్టాభిరామ్, చందు గణేష్, కిరణ్ కుమార్ రెడ్డి, నరసింహారాజు,విద్యా పాండే, విజేందర్ సింగ్,రవి గౌడ్, డివిజన్ సీనియర్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ చైన్ స్నాచింగ్ కేసిన సాధించిన పోలీసులు





శేరిలింగంపల్లి, జూన్ 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – చందానగర్లో చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు ఛేదించారు. వృద్ధురాలి మెడలో 4 తులాల బంగారు గొలుసును లాకెళ్లిన దుండగుడిని సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించారు. లింగంపల్లి సమీపంలోని గోపి నగర్ లో నివాసం ఉంటూ చదువుతున్న సూర్య అనే విద్యార్థి చెడు వ్యసనాలకి బానిసై చైన్ స్నాచింగ్ కు పాలు పడుతున్నట్లు గుర్తించారు. నిందితుడు వద్ద నుంచి స్కూటీ, సెల్ ఫోను, నాలుగు తులాల బంగారపు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కేశంపేట జోన్ 27 (నిజం చెపుతాం) కేశంపేట మండల కేంద్రంలో శుక్రవారం గుండెపోటుతో చనిపోయిన సంబ పురుషోత్తం కుటుంబానికి, మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి రూ.5 వేలు, కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమణ గౌడ్ రూ. 5 వేలు, తలసాని ఎల్లారెడ్డి రూ. 4వేలు, పవన్ కుమార్ రెడ్డి రూ.3 వేలు అందజేసి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి రమణ గౌడ్, మంచే వెంకటయ్య, ఎద్మ హరికిషన్ రెడ్డి, మంగలి శంకర్, తిమ్మగళ్ల ఆంజనేయులు, తిమ్మగళ్ళ యాదయ్య, తిమ్మగళ్ళ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ వద్దు జ్యుట్ బ్యాగులే ముద్దు - వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్...

శేరిలింగంపల్లి, జూన్ 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటు పడాలని ప్రముఖ సంఘ సేవకులు, ప్రముఖ బిల్డర్ బిఆరెస్ సీనియర్ నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు. అయన ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధించడం కోసం పర్యావరణాన్ని కాపాడేందుకు తన సొంత ఖర్చులతో పదివేల జ్యూట్ బ్యాగులను శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పలు కాలనీలలో పంపిణీ చేశారు. ప్రతీ ఒక్కరు ప్లాస్టిక్ ను నిషేదించాలని, ఎవరు వాడకూడదనీ సూచించారు. అభివృద్ధి పేరుతో మనమే ఉన్న చెట్లను నరుకుతూ, మొక్కలు పెంచడం లేదని ఆవేదన వ్యక్త%శీ% చేశారు. చేతులారా మనమే పర్యావరణాన్ని పాడుచేసుకుంటున్నామని, అందరూ బాధ్యత తీసుకొని ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని, చెట్లను పెంచాలనీ కోరారు. ఈ జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ



కార్యక్రమంలో టిఆర్ఎస్ శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు బాబు మోహన్ ముద్దంగుల మల్లేష్, మల్లేష్ యాదవ్, జనార్ధన్ గౌడ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మూడో వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు

శుక్రవారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం 3వ వార్డ్ లో ముగ్గు వేసి ఇల్లు నిర్మాణ కార్యక్రమం ప్రార%శీ%బించడం జరిగింది ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ పేదల ఇళ్ల కోసం ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో ఏఈ ఖాజా మైనోదీన్, కౌన్సిలర్ సతీష్, వార్డ్ ఆఫీసర్ కృష్ణయ్య, ఆంజనేయులుఇందిరమ్మ కమిటీ సభ్యులు . అనంత కిషన్ మణెమ్మ,కాలనీ వాసులు సత్తయ్య మేస్త్రి , రవి, బుష లక్ష్మీ,రమేష్,మంగలిరాణి,మంగమ్మ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు



# పదవీ విరమణ చేసిన అధికారికి ఘన సన్మానం..

రామగుండం జూన్ 27, నిజం చెపుతా%శీ% అర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ లో ఏరియా ఇంజనీర్ డివిఆర్ఏఓ పదవి విరమణ సందర్భంగా..వర్క్ షాప్ డీ.జీ.ఎం.గీతేంద్ర సింగ్ ఆధ్వర్యంలో.. ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ డీజీఎం గీతేంద్ర సింగ్,ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ బలుసు రవి,ఇంజనీర్లు చంద్రశేఖర్, శ్రీనివాస్,రాజకుమార్,రామకృష్ణ,ఆఫీస్ సూపరండెంట్ నార్ల శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ మనోహర్ మరియు ఫోర్మెన్ లు,యూనియన్ నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.



# ఎస్ వి విద్యాలయం పేరుతో, శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం దందా

**- శ్రీ చైతన్య స్కూల్ పేరుమీద రిజిస్ట్రేషన్ లేకున్నా, శ్రీ చైతన్య స్కూల్ పేరుమీద, కొనసాగుతున్న విద్యాసంస్థ ఎస్వి విద్యాలయంలో శ్రీ చైతన్య స్కూల్ పేరుమీద పుస్తకాలు, నోట్ బుక్స్, టై, బెల్టులు, స్కూల్ యూనిఫామ్, టీ షర్ట్స్ అమ్మకాలు ఎస్వీ విద్యాలయాన్ని మూసివేయాలని, ఎల్ హెచ్ పి ఎస్, ఎల్ ఎస్ ఓ సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ ముందు నిరసన.**

మహబూబాబాద్,జూన్, 27,టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్(నిజం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్వీ విద్యాలయంలో, శ్రీ చైతన్య పేరుమీద అక్రమ దందా నడుస్తుందని, అలాంటి స్కూల్ నీ క్షణమే మూసివేయాలని ఎల్ హెచ్ పి ఎస్, ఎల్ ఎస్ ఓ సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్, ఎల్ ఎస్ ఓ జిల్లా కన్వీనర్ బోడ చందులాల్ మాట్లాడుతూ...... విద్యను వ్యాపారం చేస్తూ, సామాన్య ప్రజల నుండి అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఎస్వీ పాఠశాల పేరు మీద నడుస్తున్న శ్రీ చైతన్య స్కూల్, రిజిస్ట్రేషన్ లేకుండా స్కూల్ నిర్వహణ జరుగుతుందని, అలాంటి స్కూల్ ని తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు.



విద్యాశాఖ అధికారులకు తెలిసిన, తెలియనట్టు వ్యవహరిస్తుండటం సిగ్గుచేటని అన్నారు. ఎస్వీ స్కూల్ పేరుతో, శ్రీ చైతన్య స్కూల్ నడుస్తుందని, స్కూల్లో పాఠ్యపుస్తకాలు అమ్మొద్దని ఆదేశాలు ఉన్న, ఆ యొక్క ఆదేశాలను తుంగలో తొక్కి ఇష్టం వచ్చినట్టుగా, పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫాం, డైరీ, టై, బెల్ట్ ఇంకా విద్యార్థులకు స్కూల్లోనే అమ్ముతూ,... విద్యాశాఖ ఆదేశాలను పాఠశాల యజమాన్యం పట్టించుకోవడం లేదని అన్నారు. తక్షణమే ఆ యొక్క స్కూల్ ని మూసి వేయకపోతే ఎల్ హెచ్ పి ఎస్, ఎల్ ఎస్ ఓ, ఇంకా మిగతా ప్రజా విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు భూక్య రమేష్ నాయక్, పవన్ నాయక్, అజ్మీరా వెంకన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీకి కోటి 50 లక్షలు నిధులు మంజూరు

## -మాజీ కౌన్సిలర్ పోత్నక్ ప్రమోద్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 27(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రానికి 28.60 కోట్లు హౌసింగ్ బోర్డ్ కాలనీ కోటి 50 లక్షలు మంజూరు హౌసింగ్ బోర్డ్ కాలనీకి కోటి 50 లక్షలు నిధులు మంజూరు చేపించిన మన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల తరఫున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.వార్డుకు కేటాయించిన నిధులతో కాలనీలో (యూజీడి) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మ్యాన్ హెూల్స్ కట్టడం సిసి రోడ్లు వేయడం కమ్యూనిటీ హాల్ చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడం మూడు షెడ్డుల వద్ద బస్తీ దవాఖాన మహిళా భవనం మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులతో తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 10వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ కమిటీ హాల్ లో అభినందన సభ నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ... మన హౌసింగ్ బోర్డ్ కాలనీ కోసం కోటి 50 లక్షలు మంజూరు చేపించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం



అనిల్ కుమార్ రెడ్డికి హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల తరఫున అభినందన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ కైరం కొండ వెంకటేష్ వడిచర్ల కృష్ణ యాదవ్ వార్డ్ అధ్యక్షులు మొహమ్మద్ అమానతుల్లా,మాటూరి బాలేశ్వర్,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు నాకోటి రాము,భూపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,జిట్టా యాదిరెడ్డి,సీనా రెడ్డి, సర్వేసం ఆంజనేయులు, పాలడుగు శేఖర్,మిత్తింటి భాస్కర్,బింగి భాస్కర్ శేఖర్ రెడ్డి,రాజమౌళి, బాల మల్లయ్య, నరసింహ,కవిత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్

జడ్చర్ల జూన్ 27, (నిజం చెపుతాం) పట్టణంలోని లైన్స్ క్లబ్ స్థాపించి 25 సంవత్సరాలు అయినందున నూతన భవనాన్ని లయన్స్ సేవా కేంద్రం స్థలంలో స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా ఈరోజు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వరరావు లయన్ మహేంద్ర కుమార్ రెడ్డి లయన్ నటరాజ్ డాక్టర్ రామ్ రెడ్డి డాక్టర్ సుజిత్ కుమార్ అగర్వాల్ కాంగ్రెస్ నాయకులు నిత్యానందం అశోక్ కుమార్ యాదవ్ పెరుమళ్ళ నరసింహారెడ్డి లైన్స్ క్లబ్ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సవాల్...

జడ్చర్ల, జూన్ 27 (నిజం చెపుతాం) మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి జడ్చర్ల ప్రజలపై ఏమాత్రం ప్రేమ ఉన్నా ప్రభుత్వాసుపత్రి ప్రధాన మార్గానికి అవరోధం కల్పిస్తూ ఆయన మేనల్లుడు కొనుగోలు చేసిన 2 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇప్పించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. లక్ష్మారెడ్డి కుటుంబీకులు తాము అక్రమంగా కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని స్వచ్ఛంధంగా వెనక్కి ఇవ్వకపోయినా కోర్టులో కేసు గెలిచి ఆ భూమిలో నుంచి ఆస్పత్రికి మెయిన్ రోడ్ నుంచి రహదారిని నిర్మించితీరుతామని ధీమా వ్యక్తం చేసారు. జడ్చర్ల కేంద్రంలో నిర్మించిన లయన్స్ సేవా కేంద్రం కొత్త భవన ప్రారంభోత్సవంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మేనల్లుడు అక్రమంగా కొనుగోలు చేసిన 2 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇస్తే మెయిన్ రోడ్ నుంచి ప్రభుత్వాసుపత్రికి నేరుగా రహదారి సౌకర్యం ఏర్పడుతుందని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఈ 2 ఎకరాల ప్రభుత్వ భూమి లక్ష్మారెడ్డి మేనల్లుడి చేతిలో ఉన్న కారణంగా ఆస్పత్రికి ఎమర్జెన్సీగా వచ్చే ఆంబులెన్స్ కూడా చుట్టూ తిరిగి గుంతలు నాలాల్లోంచి రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. లక్ష్మారెడ్డి మేనల్లుడు, ఆయన సొంత అక్క ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసారని దాన్ని వెనక్కి ఇప్పించాలని తాను కోర్టుకు పోతే లక్ష్మారెడ్డి మేనల్లుడు కోర్టుకు పోయి దానికి సంబంధించిన డాక్యుమెంట్లను సమర్పిస్తానని చెప్పారని, అయితే ఇది జరిగి ఆరు నెలలు అవుతున్నా ఇప్పటి వరకూ ఆ డాక్యుమెంట్లను కోర్టుకు సమర్పించలేకపోయారని విమర్శించారు. అసైన్ భూమి కొనడం తప్పు అని, దీనిపై తాను నోటీసులు ఇస్తే కోర్టుకు పోయి ఆపడం ఇంకా తప్పు అని పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి ప్రభుత్వాసుపత్రిని నాలాలో కట్టించి దానికి రోడ్డు లేకుండా తన మేనల్లుడితో అసైన్డ్ భూమిని కొనుగోలు చేయించారని ఆరోపించారు. లక్ష్మారెడ్డికి నిజంగా జడ్చర్ల ప్రజల మీద ప్రేమ ఉంటే ఆయన పేరు చెప్పి ఆయన మేనల్లుడు అసైన్డ్ భూములను కొనుగోలు చేయడం తప్పు అని చెప్పి ఆ భూములను వెనక్కి ఇప్పించాలని అనిరుధ్ రెడ్డి కోరారు. ఇది తాను తన గురించి అడగడం లేదని,





కేవలం జడ్చర్ల ప్రజల మేలు గురించి తాను అడుగుతున్నానని స్పష్టం చేసారు. ఒకవేళ ఆ 2 ఎకరాలను లక్ష్మారెడ్డి బంధువులు వెనక్కి ఇవ్వనప్పటికీ తాము ఈ విషయంగా కోర్టులో గెలుస్తామని, ఆ 2 ఎకరాలు వెనక్కి తీసుకొచ్చి మెయిన్ రోడ్ నుంచి ఆస్పత్రికి రోడ్ వేయించి తీరుతామని ధీమా వ్యక్తం చేసారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏం చేసారో, తాను ఎమ్మెల్యే అయ్యాక జడ్చర్ల ఏం చేసానో అన్నది ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు ప్రసంశనీయమని, సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు.జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లుచెప్పారు.మహబూబ్నగర్ జిల్లాలో విద్యా అభివృద్ధి కోసంపటీపుల్ ఐటీ కళాశాల, నవోదయ పాఠశాల శాంక్షన్ లో తన పాత్రను గుర్తు చేశారు.జడ్చర్ల పాత బస్టాండ్ మరమ్మత్తులు చేసి, తిరిగి ప్రారంభించేందుకు ఆర్టీసీ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం తప్పిదం వల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద సర్క్యులర్ సౌకర్యం లేకపోవడం వల్ల బస్సులకు ఇబ్బందులు వస్తున్నాయని, దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తానని పేర్కొన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో అక్రమాలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని, అర్హులైన పేదలకే ఇండ్లు అందజేస్తామని స్పష్టం చేశారు.జడ్చర్ల మున్సిపాలిటీకి ఇప్పటికే మంజూరైన నిధులతో పాటు అదనంగా ₹15 కోట్లు మంజూరు చేయించినట్లు చెప్పారు.

# ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన జడ్చర్ల మహిళా టౌన్ అధ్యక్షురాలు

జడ్చర్ల మే 27, (నిజం చెపుతాం)14వ వార్డు సంజీవయ్య కాలనీ . త్రిషుల్ నగర్. బక్కరావ్ కాంపౌండ్ అభివృద్ధికోసం కోటి రూపాయలు మంజూరు చేసి మన వార్డ అభివృద్ధి కి సహక రిస్తుమరియు జడ్చర్ల అభివృద్ధి కోసంఇప్పటికే మంజూరు అయినవే కాకుండ మరియులి అధనంగా 15 కోట్ల రూపాయలులి మంజూరు చేయించిన అనిరుద్‌లి లిఅన్నకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మాణిక్యాల స్వప్న 14 వార్డు కాంగ్రెస్ పార్టీ మహిళనాయకురాలు కాంగ్రెస్ పార్టీ టౌన్ మహిళా అధ్యక్షురాలు



# డోర్నకల్ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమీషనర్

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూన్ 27 నిజం న్యూస్ మరిపెడ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టి శుక్రవారం డోర్నకల్ నియోజకవర్గ శాసన సభ్యులు డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచందర్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీలో



జరగాల్సిన అభివృద్ధిపై ప్రజల అవసరాల కనుగుణంగా మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పట్టణ ప్రజలకు ఎటువంటి ఆసౌకర్యాలు కలగకుండా పరిపాలన సాగించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను నిరుపేదలకు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారని అన్నారు

# కొత్తగూడెంలో జరుగుతున్న స్ట్రక్చర్ మీటింగ్ వద్ద మారుపేర్ల బాధితుల నిరసన..



రామగుండం జూన్ 27, (నిజం న్యూస్) సింగరేణి మారుపేర్ల సమస్య పరిష్కారం కొరకై 11 ఏరియా కోల్ బెల్ట్ మారుపేర్ల బాధితులు కొత్తగూడెం ఇల్లందు బంగ్లాస్ ఏరియాలో.. జరుగుతున్న,స్ట్రక్చర్ మీటింగ్ సమావేశం వద్ద తమ మారుపేర్ల సమస్యను పరిష్కరించాలంటూ.. ఆందోళన చేపట్టారు. మూడు నెలల కింద జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో..మారు పేర్ల సమస్యను ప్రధానంగా తీసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన,సింగరేణి యాజమాన్యం మూడు నెలల గడువు ముగుస్తున్న,ఇప్పటికీ పరిష్కరించ లేదన్నారు.ఈ కార్యక్రమంలో..లక్క శ్రావణ్ గౌడ్,తిరుమల, శ్రీనివాస్,ఈర్ల రాజయ్య,డిష్ బాబు, హరీష్ యాదవ్,వంగ సంతోష్,పార్థపల్లి హరీష్,పొన్నం వెంకటేష్,కొమ్మూరమ్మ, ప్రదీప్,జిల్లాల శ్రావణ్, గుర్రం సుధాకర్,అజ్మీర్, నరేష్,అంబటి రాజశేఖర్,ఆకుల కిరణ్,మొత్కూరి రవికుమార్,కళావతి 120 మంది కార్మికుల పిల్లలు నిరసనలో పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురిఅవుతున్న బయ్యారం అడవులు

**-పోడు పేరుతో...రిజర్వ్ ఫారెస్ట్ లో సాగు..**

**-మౌనంలో ఫారెస్ట్ అధికారులు...?**






బయ్యారం: జూన్. 27.(నిజం చెపుతాం)మండలంలోని రిజర్వ్ ఫారెస్ట్ పోడు సాగుతో రోజు రోజుకు రిజర్వ్ ఫారెస్ట్ తరిగిపోతోంది. దీంతో పర్యావరణానికి పెను ముప్పుగా వాటిల్లుతుందని పలువురు పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు.ఒకప్పుడు బయ్యారం చుట్టుపక్కల దట్టమైన అడవి ప్రాంతం గుట్టలతో నిండి ఉండేది.దీనితో వర్షాలు ఈ ప్రాంతంలో సమృద్ధిగా వచ్చి పంటలు బాగా పండేవి.2005 సంవత్సరంలో పోడు పట్టాల చట్టం రావడంతో ఇదే అదునుగా భావించి రిజర్వ్ ఫారెస్ట్ లో కొంతమంది పోడు పేరుతో అటవీ ప్రాంతాన్ని క్లీన్ చేస్తున్నారు.అనంతర పరిణామాలలో సుమారుగా 2016 వరకు 9,000 మందికి పోడు సాగుదారులకు పోడు పట్టాలు గత ప్రభుత్వాలు మంజూరు చేయడం జరిగింది. నేటికీ పోడు పేరుతో గుట్టలపై ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ లో డోజర్ బండ్లతో అడవిని శుభ్రం చేసి సాగుకు ఆమోదయోగ్యంగా పలువురు మలుచుకుంటున్నారు.పోడు సాగు నియంత్రణకు అటవీ అధికారులు ట్రెంచ్ ఏర్పాటు చేసిన కానీ హద్దులు దాటి అటవీలోనికి ప్రవేశించి పోడు పేరుతో అడవి ప్రాంతాన్ని పలువురు తమ రాజకీయ అండదండలతో సాగు చేస్తున్నారు.పోడు పేరుతో ఏజెన్సీ గ్రామాలలో ఒక్కొక్క కుటుంబానికి 50 నుండి 60 ఎకరాలు ఉన్నదంటే ఒకసారి మనం ఇట్లే అర్థం చేసుకోవచ్చు.సాగు భూములు లేనివారు సాగు చేసుకుంటే తప్పేమి కాదు,కానీ దానికి విరుద్ధంగా అటవీ అధికారుల నిర్లక్ష్యంతో రిజర్వ్ ఫారెస్ట్ రోజురోజుకు తరిగిపోతుంది.అదేవిధంగా రిజర్వ్ ఫారెస్ట్ లో ట్రెంచ్ లు గుట్టల పైకి పరుగులు పెడుతూ ఉన్నాయి. ఒకసారి ఫారెస్ట్ అధికారులు రిజర్వ్ ఫారెస్ట్ హద్దుగా ట్రెంచ్ నిర్మాణం చేసినా, ట్రెంచ్ హద్దులు దాటి పోడు సాగు చేస్తున్నారు.అడవి పోడుగా మార్చే వారిని అడ్డుకోవలసిన ఫారెస్ట్ అధికారులు మీనామేషాలు లెక్కించడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలంలో ఈ తంతు కాచనపల్లి బండ్లకుంట,గౌరారం,మోట్ల తిమ్మాపురం, కొత్తపేట,ధర్మాపురం,వినోభనగరం,బయ్యారం,కంబాలపల్లి,మిర్యాలపెంట,సాంభతండ,నారాయణ పురం, తీత్రి తండ, మొట్ల తండ తదితర రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దు ప్రాంతాలలో ట్రెంజ్ హద్దులను దాటి పోడు సాగు ఏదేచ్ఛగా కొనసాగుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి పోడు నియంత్రణ చేయకుంటే,రాబోయే రోజుల్లో చూడటానికి కూడా ఫారెస్ట్ మిగలదేమో అని సందేహాలు నెలకొన్నాయి.ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి గుట్టల మీద అడవులను నరికి పోడు చెయ్యకుండా అడ్డుకొని అడవి రక్షించాలని పలువురు కోరుకుంటున్నారు.

# చేయూత పెన్షన్ల పై అవగాహన సదస్సు



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 27 (నిజం చెపుతాం)ప్రభుత్వం ద్వారా అందిస్తున్న చేయూత పింఛన్లు ప్రామాణికం లేకుండా కేవలం బొటన వేలు సంతకంతో ఇవ్వరాదని దీని ద్వార కొన్ని సార్లు అవకతవకలు జరిగే ప్రమాదం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేయూత పింఛన్ల దరఖాస్తులు ఎలా పరిష్కరించాలి, చేస్తున్న లోటుపాట్ల పై అవగాహన కల్పించేందుకు శుక్రవారం హైదరాబాద్ నుండి వచ్చిన అడిషనల్ డైరెక్టర్ గోపాల్ రావు కలెక్టరేట్ మీటింగ్ హాల్లో ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ సెక్రెటరీలు వార్డు ఆఫీసర్లకు అవగాహన కల్పించారు.ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్క వనపర్తి జిల్లాలో 73 వేల మంది లబ్ధిదారులకు రూ. 17 కోట్లు నెలకు చేయూత పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసరా పింఛన్లు, బీడీ కార్మికులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు తదితర పింఛన్లు ప్రతి నెల ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో సరైన నియంత్రణ లేక లబ్ధిదారుడు చనిపోయిన తర్వాత కూడా పింఛను ఇస్తూనే ఉంటారన్నారు. అదేవిధంగా ఎవరైతే చనిపోయిన పింఛను దారిని స్తానంలో వారి స్పౌస్ కు ఇవ్వమని దరఖాస్తు పెట్టుకుంటే వాటిని నెలల తరబడి పెండింగ్ లో పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తొలగించాల్సిన వాటిని తొలగించి కొత్తగా ఇవ్వాల్సిన స్పౌజ్ పింఛన్లు వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు.అదేవిదంగా మరణ ధృవీకరణ పత్రం కొరకు కుటుంబ సభ్యులు దరఖాస్తు పెట్టాల్సిన అవసరం లేదని ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకొని మరణ ధృవీకరణ పత్రం ఇవ్వాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలు, మున్సిపల్ కమిషనర్ల పై ఉందన్నారు. నిబంధనలు తెలియక కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోలేదని పెండింగ్ పెట్టవద్దన్నారు. మరణ ధృవీకరణ పత్రం ఇచ్చేటప్పుడే ఫారం 7 పూరించి ఓటరు జాబితా నుండి మరణించిన వ్యక్తి పేరు తొలగించాలని ఆదేశించారు.జిల్లాలో 487 పెండింగ్ స్పౌజ్ పింఛన్ కేసులు ఉన్నాయని వాటిని పరిశీలించి వారం రోజుల్లో పరిష్కరించాలని రోజువారీగా నివేదిక పంపించాలని ఆదేశించారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబంలో కుటుంబ పోషకుడు మరణించినప్పుడు ఆర్థిక సహాయం రూ. 20,000 లు ఖర్చులకు ఇవ్వడం జరుగుతుందని, దీనిపై పేద ప్రజలకు అవగాహన కల్పించి లబ్ధి చేకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ గోపాలరావు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇంచార్జ్ యాదయ్య, డిఆర్డిఓ పి.డి ఉమాదేవి, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ సెక్రటరీలు, వార్డు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకత్వ అధికార దాహానికి ఎమర్జెన్సీ చిహ్నం

**- రాజ్యాంగ హత్యా దినం, కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు...**

**- భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యయానమే ఈ 50 సంవత్సరాల కాంగ్రెస్ రాజకీయ అధికార దాహం**





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 27(నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ వ్యతిరేక కార్యక్రమం కన్వీనర్ పట్నం కపిల్ అధ్యక్షతన ఇందిరా కాంగ్రెస్ ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక పద్మజ హాస్పిటల్ జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద అవగాహన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి మరియు దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ...1971 జరిగిన ఎన్నికలలో ఇందిరాగాంధీ అవినీతికి పాల్పడి గెలిచిందని అలహాబాద్ హైకోర్టు జడ్జి తీర్పు ఇవ్వగా అధికార దాహంతో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా అత్యవసర పరిస్థితులు సృష్టిస్తూ ఎమర్జెన్సీ విధించి ప్రశ్నించిన వారిని ఎదురు తిరిగిన వారిని జైల్లో వేస్తూ నియంతల వ్యవహరించిన ఇందిరా కాంగ్రెస్ శకం పతనం ప్రారంభమై రాహుల్ శకంతో ముగుస్తుందని "మరువము ఆ చీకటి రోజులు" జూన్ 25 రాజ్యాంగ హత్య దినంగా భారతీయ జనతా పార్టీ ఎమర్జెన్సీ కారణమైనటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండ గాడుతూ.. ప్రజల్లోకి తీసుకెళ్తుందని అన్నారు.జిల్లా అధ్యక్షులు ఉట్కురి అశోక్ గౌడ్ మాట్లాడుతూ...అలాగే ఇందిరా కాంగ్రెస్ సమయంలో ధైర్యంగా ఎదిరించినటువంటి పెద్దలు ఎడ్ల నారాయణ రెడ్డి,దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, వెల్దుర్తి హరినాథ్,దొంత వెంకటేష్,గాదె సత్యనారాయణ,నర్ల నర్సింగా రావు,గుండు బిక్షపతి,వి.మోహన్ కు ముఖ్య అతిథితో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్,రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి,దాసరి మల్లేశం,వేముల అశోక్, పోతంశెట్టి రవీందర్, జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,నర్ల నర్సింగ్ రావు,మున్సిపల్ మాజీ చైర్మన్ మాయా దశరథ,జిల్లా మాజీ ప్రధాని కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,సుర్వి శ్రీనివాస,డి.లక్ష్మీనారాయణ,బుర్ర రాకేష్,నీలం రమేష్, ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి,ఉడుత భాస్కర్,ఉపాధ్యక్షులు ఊదరి లక్ష్మి,బెజ్జంకి రామకృష్ణారెడ్డి,యాట వెంకటేష్,కొల్లోజు సతీష్ కార్యదర్శులు ఇండ్ల సత్యవతి,గుల్లన తిరుమలేష్,కొలిచెలిమ మల్లికార్జున్,రత్నపురం శ్రీశైలం, ఎండి.మహమ్మద్,కో-కన్వీనర్లు, పళ్ళ జితేందర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,ఆకుతోట రామకృష్ణ, మంగు నరసింహారావు, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్,తుమ్మల నాగేష్, మంగు నరసింహారావు,తేలుచూరి శివలింగం,అజయ్,సన్నీ తదితరులు పాల్గొన్నారు

# మట్టి మాఫియా కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ధర్నా

**- చల్లూరు మలుహని చెరువులో 2 కోట్ల మట్టి దందా**

**-అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-ప్రజా ప్రభుత్వం కాదు..రైతు వ్యతిరేక ప్రభుత్వం**

**-డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**






రాజపేట,జూన్27(నిజంచెపుతాం)రాజపేట మండలం చల్లూరు మలుపహని చెరువు మట్టి మాఫియా పై ఉమ్మడి నల్లగొండ డీసీసీబీమాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మట్టిని అక్రమంగా తరలిస్తున్న చెరువు వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సర్వేనెంబర్ 179 మలుపహని చెరువులో గత 8 రోజులుగా ఎమ్మెల్యే సోదరుడు బీర్ల శంకర్, స్థానిక కాంగ్రెస్ నాయకుడు గాల్ రెడ్డి,అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే అండతో 60 టిప్పర్లతో మట్టిని తరలిస్తున్న రెవెన్యూ,ఇరిగేషన్, పోలీస్ అధికారులు పట్టించుకోలేదని 5 రోజుల తర్వాత విషయం తెలుసుకున్న పోలీసులు 39 టిప్పర్లపై కేసు నమోదు చేశామని చెబుతున్నారని, కేసు నమోదు చేసిన టిప్పర్ల ఎఫ్ఐఆర్ కాఫీ కావాలని అన్నారు. మట్టితోడిన 3 హిటాచీలను అక్కడినుండి రాత్రికి రాత్రికి తరలించారని ఇక్కడ జరుగుతున్న దందాపై అధికారులు సమాధానం చెప్పాలన్నారు, ప్రజాపాలన అని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో చెరువుల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారని హైడ్రా పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మరి ఇక్కడ చెరువులు అక్రమంగా మట్టి తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్,తహసీల్దార్, పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. మట్టి తరలింపు ఎటువంటి అనుమతులు లేకుండానే, సీనరేజ్ చార్జీలు చెల్లించకుండా తర్జగ తరలిస్తున్నారని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చెరువులను రక్షించాలనే ఉద్దేశంతో మిషన్ కాకతీయ ద్వారా చెరువులను కాపాడారని, ఇక్కడ మట్టిని తోడి రైతులను మోసం చేస్తున్నారని, ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని కాంగ్రెస్ నాయకుల దందాలు చూస్తుంటే ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదని, వెంటనే స్పందించి 60 టిప్పర్లు మూడు హిటాచీలపై కేసు నమోదు చేయాలని లేనిపక్షంలో,మట్టి దందాపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం రాజపేట తహసిల్దార్ కార్యాలయంలో మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ అనితకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్,గుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, గుంటి మధుసూదన్ రెడ్డి, గడ్డమీది రవీందర్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి,ఎర్రగోకుల జశ్వంత్, బొంగోనిఉప్పలయ్య,గుంటి కృష్ణ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షయ,మధుమేహం వ్యాధిగ్రస్తుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 27 (నిజం చెపుతాం)మధుమేహం,క్షయ తదితర వ్యాధిగ్రస్తులు ఎలాంటి వైద్యం పొందుతున్నారు, వారికి ఇస్తున్న మందులు ఏంటి అనే పూర్తి వివరాలు ఒక పోర్టల్ లో నిక్షిప్తం ఉండటం వల్ల భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు వచ్చిన రికార్డు చూసి మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక యాప్ ను తయారు చేయించారు. వనపర్తి మెడికల్ హెల్త్ రికార్డు అనే యాప్ లో వివరాలు ఏ విధంగా నమోదు చేయాలి,దీనిని ఏ విధంగా నియంత్రించాలి అనే విషయాల పై శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ యాప్ పై అవగాహన కల్పించుకొని జిల్లాలోని వ్యాధి గ్రస్తుల వివరాలు నమోదు. చేసేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను.సూచించారు.జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి డాక్టర్ పరిమళ, ఈ డి.యం విజయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయ,మధుమేహం వ్యాధిగ్రస్తుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 27 (నిజం చెపుతాం)మధుమేహం,క్షయ తదితర వ్యాధిగ్రస్తులు ఎలాంటి వైద్యం పొందుతున్నారు, వారికి ఇస్తున్న మందులు ఏంటి అనే పూర్తి వివరాలు ఒక పోర్టల్ లో నిక్షిప్తం ఉండటం వల్ల భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు వచ్చిన రికార్డు చూసి మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక యాప్ ను తయారు చేయించారు. వనపర్తి మెడికల్ హెల్త్ రికార్డు అనే యాప్ లో వివరాలు ఏ విధంగా నమోదు చేయాలి,దీనిని ఏ విధంగా నియంత్రించాలి అనే విషయాల పై శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ యాప్ పై అవగాహన కల్పించుకొని జిల్లాలోని వ్యాధి గ్రస్తుల వివరాలు నమోదు. చేసేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను.సూచించారు.జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి డాక్టర్ పరిమళ, ఈ డి.యం విజయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు పంట మార్పిడి పై అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 27 (నిజం చెపుతాం)శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణాధికారులతో ఖరీఫ్ సాగు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రజ్ఞులు వ్యవసాయ రంగం పై రైతులకు ముఖాముఖి ద్వారా అవగాహన కల్పిస్తారని, రైతులకు ఎంతో ఉపయోగ పడే రైతు నేస్తం కార్యక్రమాన్ని ఒక ప్రహసనం లాగ కాకుండా గ్రామంలో రతులకు అవగాహన కల్పించి కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూడాలన్నారు. కార్యక్రమం కేవలము వీక్షించడమే కాకుండా అక్కడ వచ్చిన రైతులతో మాట్లాడించాలని వ్యవసాయ అధికారులు సైతం రైతులతో మాట్లాడి వ్యవసాయ మెళుకువలు అందజేయాలని సూచించారు. రైతులకు తెలియని ఎన్నో వ్యవసాయ సంబంధిత విషయాలను శాస్త్రవేత్తలు ఇతర అనుభవజ్ఞులైన



వ్యవసాయదారులు రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తారన్నారు. కేవలం వరి మాత్రమే సాగు చేయకుండా రైతులతో మాట్లాడి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మరలించాలని సూచించారు. ఒక్కో వ్యవసాయ విస్తీర్ణ అధికారి కనీసం ముగ్గురు రైతులను ఒప్పించి పంట మార్పిడి చేయగలిగితే ఒక్కో పంటకు 300 మంది చొప్పున పంట మార్పిడి చేసుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు.వడ్లు సాగు చేసే వారికి ప్రభుత్వం ద్వారా సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తునందున సన్న రకం వడ్లు మాత్రమే సాగు చేసేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈసారి క్రాప్ బుకింగ్ చేసేటప్పుడు ఎలాంటి తప్పులకు గాని నిర్లక్ష్యానికి గాని అవకాశం ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి ఖచ్చితమైన పంట సాగు వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు.ప్రతి సహకార సేవా కేంద్రంలో అవసరమైన ఎరువులు నిల్వ ఉండే విధంగా చూసుకోవాలని ఎక్కడైనా తక్కువ ఉంటే వెంటనే ఇండియన్ పెట్టాలని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ షాపులను తరచుగా తనిఖీలు చేస్తూ ఉండాలని ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్ముతున్నట్లయితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, మండల వ్యవసాయ అధికారులు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ వ్యతిరేక దినం నేటికీ 50 ఏళ్లు పూర్తి..

**- జిల్లా అధ్యక్షులు డి. నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 27 (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన ఎమర్జెన్సీ వ్యతిరేక దినం వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీ లక్ష్మి కృష్ణ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ ఎన్.రామచంద్ర రావు విచ్చేశారు.ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ రోజుల్లో వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లినటువంటి వ్యక్తులు రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ మున్నూరు రవీందర్ ని, అనంతప్ప గారిని మరియు లక్ష్మన్ ని సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రామచంద్ర రావు మాట్లాడుతూ ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం అనేది భారతదేశంలో ప్రతి సంవత్సరం జూన్ 25న జరుపుకుంటారు. 1975లో ఇందిరా గాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితిని వ్యతిరేకిస్తూ ఈ రోజును జరుపుకుంటారు. ఆ సమయంలో ప్రజాస్వామ్య హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛలను కాలరాశారని, దానిని వ్యతిరేకిస్తూ నేటికీ 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది.1975 జూన్ 25 నుండి 1977 మార్చి వరకు దాదాపుగా 21 నెలలు అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు.ఈ సమయంలో,పౌరుల ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛలను ప్రభుత్వం హరించివేసింది. ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛ యొక్క ప్రాముఖ్యతను, ఎమర్జెన్సీ సమయంలో జరిగిన అక్రమాలను, అణచివేతలను ఈ సందర్భంగా ప్రజలకు గుర్తు చేస్తూ, ప్రజాస్వామ్యం, భావ





ప్రకటన స్వేచ్ఛల ప్రాముఖ్యతను నొక్కి చెబుతారు.ఎమర్జెన్సీ సమయంలో నియంత ఇందిరాగాంధీ తన ప్రత్యర్థులను జైలుపాలు చేయడంతోపాటు ప్రజాస్వామ్య హక్కులను హరించివేసింది. రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులు హరించివేయబడ్డాయి. ప్రచార, ప్రసార మాధ్యమాలపై ఆంక్షలు అమలయ్యాయి. పత్రికలపై ముందస్తు సెన్సార్ షిప్ ప్రవేశపెట్టారు. ఏ వార్త అయినా సంబంధిత ప్రభుత్వ అధికారి ఆమోదిస్తే తప్ప ప్రచురణకు నోచుకోని పరిస్థితి నెలకొంది. ఆర్ ఎస్ ఎస్ తో సహా అనేక సంస్థలను నిషేధించారు. క్రమశిక్షణ పేరుతో ప్రభుత్వ ఉద్యోగులపై ఆంక్షలు, నిఘా మొదలైంది. నియంత ఇందిరాగాంధీ, ఆమె పాలనకు వ్యతిరేకంగా ఏ చిన్న వ్యాఖ్య చేసినా అరెస్ట్ చేసి జైలులో పెట్టే పరిస్థితి ఏర్పడింది. ఇందిర కుమారుడు సంజయ్ గాంధీ పెత్తనం నడిచింది. నిర్బంధ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగాయి. రహదారుల విస్తరణ పేరుతో ముందస్తు నోటీసులు లేకుండా ఇళ్లను కూల్చివేశారు. ఇలా అంతటా నిర్బంధ విధానాలు





కొనసాగాయి అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారాయణ గారితో పాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబి రెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి బి శ్రీశైలం, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర మహిళ జాయింట్ ట్రెజరర్ జ్యోతి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు ఏ సీతారాములు, బండారు కుమారస్వామి, రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, సుమిత్రమా చిత్తారి ప్రభాకర్ గోపీనాథ్ కదిరే మధు మాది మహిళా జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన పట్టణ అలివేలమ్మ సూగురు లక్ష్మి కవిత పట్టణ అధ్యక్షులు ఏ.రాజశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శులు దంతోజు నవీన్ చారి నల్లవోతుల అరవింద్, వనపర్తి నియోజకవర్గం వివిధ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, జిల్లా రాష్ట్ర నాయకులు కార్యకర్తలు విద్యార్థులు మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ఉనికి చాటుకోవడానికి ఊకదంపుడు ఉపన్యాసాలు..



**- సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు**

**- సి ఎల్ పి సమావేశ మందిరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యేలు**

**- వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 27 (నిజం చెపుతాం)జూరాల ప్రాజెక్టులోని 62 గేట్లల్లో 58 గేట్లు బాగున్నాయని నాలుగు గేట్లకు మరమ్మత్తులు అవసరం ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు చేపట్టిందని త్వరలోనే నాలుగు గేట్లను సైతం పటిష్టపరుస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.నాడు టెండర్లు పిలిచి నిధులు మంజూరు చేయని బిఆర్ఎస్ నాయకులు నేడు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అంతా అయిపోయినట్లు తామేదో గతంలో ఉద్ధరించినట్లు మాట్లాడడం వారి ఉనికిని కాపాడుకోవడం కోసమే తప్ప వేరొకటి కాదని ఆయన అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 90శాతం పూర్తయిందని కేవలం 10 శాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు ఇవ్వవచ్చునని మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.నార్లాపూర్ నుంచి ఏదులకు వచ్చే లింకు కెనాల్లే నేటికీ పూర్తి కాలేదని నీళ్లు ఎలా వస్తాయని వారు ప్రశ్నించారు.నాడు ఎన్నికల స్టంట్ కోసం ఆన్ చేసిన మోటర్లు ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగేలోపే బంద్ అయ్యాయన్నారు.వారు అడిగినట్లు 10% పనులకు కావలసిన 3వేల కోట్ల రూపాయలను ఇప్పిస్తామని చేతనైతే ప్రాజెక్టు పూర్తి చేసి చూపియాలని వారు సవాల్ విసిరారు.కుర్చీలు వేసుకుని కూర్చుని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మాట్లాడి...అందిన కాడికి దండుకున్న నాటి మాజీ మంత్రులకు ఎమ్మెల్యేలకు ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.డిండి ప్రాజెక్టు విషయంలో ఆరోపణలు చేసే ముందు ఆ పాపం ఎవరిదని ఆలోచించాలన్నారు.2019 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి అప్పటి నీటిపారుదల శాఖ మంత్రులు నార్లాపూర్, ఏదుల, ఒట్టెం రిజర్వాయర్లకు సంబంధించి సర్వేలు చేసి చెప్పింది మీరే అనేది మరిచిపోయి నేడు నిస్సిగ్గుగా మాట్లాడడం హాస్యాస్పదం.వనపర్తి జిల్లాలోని ప్రాజెక్టులపైనే సరైన అవగాహన లేని మీరు రాష్ట్ర ప్రాజెక్టుల గురించి, మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఘోర పరాజయమైన మీరు నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం ఇజ్జత్ అయిన కాపాడుకోవాలని ఇలాంటి నీతిమాలిన నిందారోపణలు వేయకూడదన్నారు.లోకల్ బాడీ ఎన్నికల్లో సైతం మీకు గుండు సున్నే మిగులుతుందన్నారు.

# నేరరహిత సమాజమే ధ్యేయంగా కృషి చేయాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

**- రానున్న పంచాయితీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధమై ఉండాలి**

**- డయల్ 100 సిబ్బంది గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలి**

**- పోలీస్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**

**- ప్రతి ఒక్క రికార్డును క్రమం తప్పకుండా ప్రతిరోజు నవీకరించాలి**

**- పోలీ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 27 (నిజం చెపుతాం)శుక్రవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించి ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన గ్రేవ్ కేసులను పరిశీలించారు, ఆయా కేసులలో విచారణలో అధికారులు సేకరిస్తున్న ఆధారాలను పరిశీలించారు. యాక్సిడెంట్ కేసులలో పోలీస్ అధికారులు ఎలాంటి విచారణ కొనసాగిస్తున్నారో పరిశీలించి పోలీస్టేషన్లలో మిస్సింగ్ కేసులు, దొంగతనం కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.పెండింగ్ కేసులను త్వరితంగా



పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రానున్న పంచాయితీ ఎలక్షన్లో సిబ్బంది ప్రతి ఒక్కరు గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమకు సమాచారం అందే విధంగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. మండల పరిధిలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పర్యవేక్షించాలని తెలిపారు. సిబ్బందికి క్రమశిక్షణ తప్పనిసరి అని, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. పోలీస్టేషన్లో రిసెప్షన్ మరియు పోలీస్టేషన్ పరిసరాలను పరిశుభ్రతతో ఉంచుకోవాలని తెలిపారు. పోలీ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ త్వరితగతిన ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే విధంగా సిబ్బందిని కేటాయించి వారికి పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించే విధంగా చూడాలన్నారు. పోలీస్టేషన్లో ఉండే రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎలాంటి పెండెన్సీ



లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్క రికార్డును కచ్చితంగా క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా రికార్డుల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారి ఎలాంటి ముఖ్యమైన కేసులలోలైన సంబంధిత స్టేషన్ అధికారికి సమాచారం అందించి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా వ్యవహరించాలన్నారు. పోలీస్టేషన్లో ఎలాంటి అనవసర వాహనాలు లేకుండా దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు.డయల్ 100 పోలీస్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ పోలీసులు ప్రజల కోసం విధులు నిర్వహించాలని అన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలో నైన డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్,వనపర్తి సిఐ, కృష్ణయ్య,స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి ఎస్సై,తిరుపతిరెడ్డి, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డీసీఆర్బి, ఐటి కోర్ సిబ్బంది, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సానా సతీష్ బాబు ప్రజాదర్బార్...

కాకినాడ, జూన్ 27 (నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నేడు శుక్రవారం 11వ ప్రజాదర్బార్ ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం వద్ద నిర్వహించారు. ప్రజలు,పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ సమస్యలను తెలిపారు శుక్రవారం ఎంపీ స్వయంగా పాల్గొని వినతులు స్వీకరించారు. 27 అర్జీలకి గాను 5 అర్జీలను అప్పటికప్పుడు పరిష్కరించారు. ఈ సందర్భగా సానా సతీష్ బాబు మాట్లాడుతూ తాము ప్రజాదర్బార్ కి వచ్చిన వినతులను చాలా పారదర్శకంగా పరీక్షించి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగంతో చర్చించి అర్జీలకు ప్రభుత్వం వల్ల జరిగేవి ప్రభుత్వం ద్వారా మిగిలి వాటిని తన ఫౌండేషన్ ద్వారా పరిష్కారం చూపుతున్నాము అనితెలిపారు గతవారం ప్రజాదర్బార్ లో ఒక పేషంట్ కొరకు అడిగిన ఆక్సీజన్ కాన్సంటేటర్ ను తన ఫౌండేషన్ ధ్వరా ఈవారం అందజేశారు అలాగే తుని, బుద్దవరం గ్రామ రైతులు తమ ప్రాంతానికి బ్రిడ్జ్ సౌకర్యం



కలిపించమని అడిగిన దానికి వారు తన ఎంపీ నిధులు కేటాయిస్తాను అని తెలిపారు ఈ కార్యక్రమం లోమాజీ డిప్యూటీ మేయర్ ఆరిగేల శ్రీనివాస్ ( బున్ని ),మాజీ జడ్పీ ప్రతిపక్ష నేత తోట నవీన్, కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి, ఆనంద్ న్యూటన్, తలాటం హరీష్, చింతపల్లి అర్జున్, డి ఆర్ యు సి సి మెంబెర్ ముత్యాల అనిల్,లాయర్ దుర్గాప్రసాద్, జిన్నూరు బాబ్జి మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..







**- మంత్రి ధనసరి అనసూర్య( సీతక్క)**
**- పోలీస్ బందోబస్తు నడుమ పర్యటన**

చర్ల జూన్ 27( నిజం చెపుతాం):పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి,ములుగు ఎమ్మెల్యే సీతక్క పేర్కొన్నారు.శుక్రవారం చర్ల మండలంలో సీఐ రాజు వర్మ నేతృత్వం లో ఎస్సైలు నర్సిరెడ్డి కేశవులు అడుగడుగునా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముందుగా చర్లకు చేరుకున్న మంత్రి కేశవాపురంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు.అనంతరం లక్ష్మి కాలనీ పంచాయతీ పరిధిలోని 25 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఈ విధంగా గ్రామాలకు చెందిన పదిమంది లబ్దిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు...ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు.. నిరుపేద అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎంపీ బలరాం నాయక్. జిల్లా మండల శాఖకు చెందిన అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రైవేటు విద్యాసంస్థల్లో దోపిడీని అరికట్టాలి




మచిలీపట్నం, జూన్ 27,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.ప్రైవేటు విద్యాసంస్థల్లో అక్రమంగా జరుగుతున్న దోపిడీని అరి కట్టాలనీ డిమాండ్ చేస్తూ కృష్ణా జిల్లా విద్యా శాఖ కార్యాలయం ఎదుట పెట్రియాటిక్ డెమొక్రాటిక్ మూమెంట్ , ఎ. ఐ.ఎస్.ఎఫ్.సంయుక్త ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కృష్ణా జిల్లా లోని ప్రైవేటు విద్యా సంస్థల్లో అడ్డగోలుగా దోపిడీ జరుగుతున్నా జిల్లా విద్యా శాఖ అధికారి ఏ మాత్రం స్పందించటం లేదని ఆరోపించారు.నిభందనలు విరుద్ధంగా పాఠశాలల్లోనే పుస్తకాలు,స్కూల్ డ్రస్సులు అమ్ముతున్నా పట్టించుకోవటం లేదని విమర్శించారు జి.ఓ.నెంబర్ 1కి విరుద్ధంగా వీటిని అమ్ముతున్నారని,దీనిపై పిర్యాదు చేసినా జిల్లా అధికారులు చర్యలు తీసుకోలేదని మండి పడ్డారు.ప్రైవేటు విద్యా సంస్థల్లో జరుగుతున్న నిలువు దోపిడీకి డిఈఓ కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రైవేటు విద్యా సంస్థలకు విద్యాశాఖ సహకారం అందిస్తోందని ధ్వజమెత్తారు.విద్యాశాఖ అధికారిగా పూర్తిగా విఫలమైన డీఈఓ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ల నాయకులు నున్న అరవింద్,మిత్ర వసంత రావు,కోటయ్య,అర్జా రామకృష్ణ,కాట్రగడ్డ జగ్గయ్య, వడ్డీ గణేష్,పిచ్చుక శంకర రావు,సాయి కుమార్,సాధిక్ ,తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కురిస్తే పారిశుధ్యం అంతంత మాత్రమే

మచిలీపట్నం, జూన్ 27,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో పారిశుధ్యం అంతంత మాత్రంగానే ఉంది.వర్షా కాలం ప్రారంభం కావటంతో పారిశుధ్యం గాడితప్పింది.కొద్దిపాటి వర్షాలకు సైతం కొన్ని ప్రాంతాలు చిత్తడి చిత్తడిగా మారుతున్నాయి.రహదారుల వెంబడి చెత్త కుప్పలు దర్శనం ఇస్తున్నాయి.వర్షం పడినప్పుడు చెత్తకుప్పల నుండి దుర్వాసన వస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు.దానికి తోడు పట్టణంలో ఎక్కడ చెత్త కుప్పలు కనపడితే అక్కడ పశువులు దర్శనం ఇస్తున్నాయి.అక్కడ పేరుకుపోయిన చెత్తను పశువులు ఇష్టం వచ్చినట్లు చెల్లా చెదురు చేస్తున్నాయి.వాటిని నియంత్రించే అవకాశమే లేదు. ఎందు కంటే అవి పశువులు. కనుక . కేవలం పశువులను,కార్పొరేషన్ అధికారులను నిందించి యుపయోగం లేదు.ప్రజలు సైతం బాధ్యతగా వ్యవహరించాలని ఎన్నో సార్లు కార్పొరేషన్ అధికారులు చెపుతున్నారు.కానీ కొంతమంది ప్రజానీకం బాధ్యతా రహితంగా కూడా వ్యవహరిస్తున్నారు.రోడ్లపై చెత్త వేయటం జరుగుతోంది.మరీ ముఖ్యంగా చిరు వ్యాపారస్తులు.వీరు ఎక్కడ పడితే అక్కడ ఇష్టాను సారం చెత్తను రోడ్లపైనే పారేస్తున్నారు.పశువులు వీటికోసం వచ్చి మరింత దారుణంగా చేస్తున్నాయి.వేసవి కాలం వరకు కొంత ఇబ్బంది లేదు.కానీ వర్షాకాలంలో నే అసలు సమస్య తలెత్తుతుంది.పారిశుధ్యం సక్రమంగా లేకపోతే అంటురోగాలు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.వర్షాకాలంలోనే పారిశుధ్యం పట్ల కాస్త అప్రమత్తంగా వుండాలి.కానీ ఈ విషయంలో కార్పొరేషన్ అధికారుల అలసత్వం కనిపిస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు.కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ముందు ము దు భారీ వర్షాలు కురిసే అవకాశాలు చాలా ఎక్కువ.దీనిని దృష్టిలో



వుంచుకొని అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వ హామీల అమలుపై వైసీపీ ధ్వజం



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 27: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని అందుకు అనుగుణంగా ప్రతి వైసీపీ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి బాబు షూరిటీ, మోసం గ్యారంటీపై ఇంటింటికి వెళ్లి సీఎం చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని ఉభయగోదావరి జిల్లాల వైసీపీ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కాకినాడ సూర్య కళామందిరంలో మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా బొత్స హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆ హామీలు అమలు అన్ని అరకొరగానే చేస్తుందని బొత్స ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలను వైఎస్ జగన్ అర్హులకు అందించి ప్రజామన్ననలను పొందారన్నారు. రానున్న కాలంలో వైసీపీ శ్రేణులు కూటమి ప్రభుత్వ అరాచకాలను ధైర్యంగా ఎదుర్కోవాలని బొత్స పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మాజీ ఎంపీలు వంగా గీత, తోట నరసింహం, మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, జ్యోతుల చంటిబాబు, పార్లమెంట్ ఇంచార్జ్ సూర్యనారాయణ రాజు, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, వైసిపి నాయకులు యనమల కృష్ణుడు, దవులూరు దొరబాబు, మహిళ నాయకురాలు లక్ష్మీ శివకుమారి, ముదునూరి మురళి కృష్ణంరాజు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు..

# అడ్డగోలుగా జరిగిన మున్సిపల్ షాపుల వేలాన్ని వెంటనే రద్దు పరచాలి

**- ఎం ఎచ్ పి ఎస్ డిమాండ్**

ఆదోని జూన్ 27 (నిజం న్యూస్ రిపోర్టర్ ) పట్టణంలో ఉన్న మున్సిపల్ షాపులఅనుమానాస్పద వేలం వ్యవహారంలో మౌనం వహించి వైసిపి కౌన్సిల్ కు పరోక్షంగా మద్దతు తెలిపి ఎమ్మెల్యే పార్థసారధి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన మాట వాస్తవమా?కాదా? దానికి ఎమ్మెల్యే జవాబు చెప్పాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తరపున డిమాండ్ చేస్తున్నామ ఎం ఎచ్ పి ఎస్ నాయకులు నూర్ అహ్మద్ అన్నారు.పార్థసారథి ఆదోని ఎమ్మెల్యే అయినప్పటి నుండి ఆదోనిలో వింత వింత అవినీతి కుంభకోణాలు చోటు చేసుకుంటున్నాయని.మేము ఒక అవినీతిపై పోరాడుతుండగా మరో అవినీతి ముందుకొస్తోందని. కాబట్టి ఏ అవినీతిపై పోరాడాలో మేము తల్చుకోలేకపోతున్నామన్నారు. కోట్ల రూపాయలు అడ్వాన్సు, బాడుగుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయాన్నిచ్చే ఆదోని మెయిన్ రోడ్ లో ఉన్న 37 మున్సిపల్ షాపుల వేలం గురించి పెద్ద పత్రికల్లో ప్రకటన ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు ఒక చిన్న పత్రికలో ప్రింట్ చేయించి, సోషల్ మీడియాలో ఏమాత్రం ప్రచారం చేయకుండా రహస్యంగా వేలం నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటి? దీని వెనక ఎంత డబ్బు చేతులు మారాయి? ఇందులో అధికారులు, నాయకుల పాత్ర,ఏమిటి ఇందులో దోషులు ఎవరు? అని విచారణ జరిపించవలసిన అవసరం ఉందని. ఎమ్మెల్యే పార్థ సారథి నిజాయితీపరులైతే ఖచ్చితంగా ఈ అనుమానాస్పద వేలం వ్యవహారంలో విచారణ జరిపి, ఈ షాపుల వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని .లేకపోతే ఆయన కూడా వైసీపీతో చేతులు కలిపినట్టు భావించాల్సి ఉంటుందని అలాగే వైసిపి మరియు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కలిసి కొత్త 60-40 ఏర్పాటుచేసినట్లు ప్రజలు భావించే అవకాశముందని అధికారులు మరియు నాయకులు కలిసి ప్రభుత్వాదాయానికి గండి కొడితే ప్రభుత్వం ఎలా ముందుకు సాగేది? కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆదోనిలో జరిగిన అక్రమ మున్సిపల్ షాపుల వేలాన్ని రద్దుచేసి ప్రభుత్వ ఆదాయం పెంచుకునేవిధంగా మరోసారి వేలం నిర్వహించాలని ఎమ్.హెచ్.పి.సమితి తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు మున్సిపల్ షాపుల వేలాన్ని గుట్టుగా నడిపి సామాన్య ప్రజలు పాల్గొనకుండా చేసి




ప్రభుత్వాదాయనికి గండి కొట్టిన మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిల్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని.ఖచ్చితంగా వేలాలు రద్దు కావాలని ఆశిస్తున్నామని. లేనియెడల ఈ విషయంపై లోకాయుక్త, హైకోర్టులో కేసు వేయవేయడానికి కూడా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సిద్ధంగా ఉందని తెలిపారు.

# అంబర్ పెట్ డివిజన్ చెన్నారెడ్డి నగర్ లో 31 లక్షల రూపాయల నిధులతో నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన

అంబర్పేట్: జూన్ 27( నిజం చెబుతాం )ఈ కార్యక్రమంలో అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మరియు అంబర్పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్పొరేటర్ మరియు స్థానిక బస్తీ ప్రజలతో కలిసి చెన్నారెడ్డి నగర్ లో నూతన రహదారి పనులను ప్రారంభించి,స్థానిక బస్తీ ప్రజలతో కలిసి చెన్నారెడ్డి నగర్,మరియు న్యూ పటేల్ నగర్ లో పర్యటించడం జరిగిందిస్థానికంగా ఉన్నటువంటి సమస్యలని స్థానిక ప్రజలు తెలియజేయడంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి డ్రైనేజీ సమస్య,నల్ల నీరు లోప్రెషర్ సమస్య, సి బ్లాక్ లో వీధి దీపాల సమస్య గురించి అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏయ్ ఏయి ప్రదీప్ కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్లు రమేష్,దుర్గ,జిహెచ్ఎంసి సిబ్బంది నరసింహ,విద్యుత్ సిబ్బంది మన్సూర్,బిఆర్ఎస్ అంబర్పేట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు,మహిళా నాయకులు స్థానిక బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ చేసిన కూటమి నాయకులు



నిజం పత్రిక స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా): కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం, పెదపూడి సెక్టార్ అచ్యుతపురత్రయం గ్రామంలో నూతన విద్యా విధానంలో భాగంగా పుస్తకములు గవర్నమెంట్ ఉచితంగా అందజేశారు. స్థానిక అంగన్వాడి కేంద్రంలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ కూటమి నాయకులు, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అందరికి విద్యార్థి మిత్ర కిట్ లను పంపిణి చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లో వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థ లో పెను మార్పులు వచ్చాయని, అలాగే విద్యార్థుల కు సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో స్కూల్ బ్యాగ్, షూస్, స్కూల్ యూనిఫామ్, పుస్తకాలు కిట్ల ను అందచేస్తుందని అన్నారు.అలాగే స్కూల్ పిల్లలకు ఇచ్చే వస్తువులపై ఎలాంటి రాజకీయ నాయకుల ఫొటోస్ లేకుండా ఇవ్వడం, ఈ కిట్ల పంపిణీ పథకానికి విద్యావేత్త మరియు భారతదేశ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ పేరు పెట్టడం గర్వించదగ్గ విషయం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అరుణ, గ్రామ సర్పంచ్ అనురాధ, ఎంపీటీసీ జ్ఞాన ప్రసన్న, కూటమి నాయకులు ఆరుమిల్లి ప్రసాద్, పెండం అప్పన్న, ముమ్మిడి శివ, అడబాల విష్ణు, అడబాల చక్రధర్, మరియు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు కళాశాలలో మౌలిక సదుపాయాలు..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 27 (నిజం చెపుతాం)మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని నాలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాగునీరు, విద్యుత్ మరియు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు..73 లక్షల 10 వేల రూపాయల నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం.ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు 22 లక్షల 5 వేల రూపాయలు.ప్రభుత్వ ఎంవిఎస్ జూనియర్ కళాశాలకు 17 లక్షల రూపాయలు.ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు 21 లక్షల 50 వేల రూపాయలు.ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలకు 12 లక్షల 55 వేల రూపాయలు




# కొత్తగా ఎస్ హెచ్ ఓ బాధ్యతలు చేపట్టిన టి.శ్రీనివాసరావును ఘనంగా సన్మానించిన ఆలయ ఫౌండేషన్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం సభ్యులు




రామగుండం జూన్ 27, (నిజం న్యూస్) రామగిరి మండలం పోలీస్ పోలీస్ స్టేషన్ లో కొత్తగా ఎస్ హెచ్ ఓ బాధ్యతలు చేపట్టిన, టి.శ్రీనివాసరావును శుక్రవారం ఆలయ ఫౌండేషన్,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం సభ్యులు మర్యాద పూర్వంగా కలిసారు.ఈ మేరకు ఎస్ హెచ్ ఓ శ్రీనివాస్ రావును మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించి,శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో..ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రవీందర్ కుమార్, సిద్ధార్థ,తెలంగాణ అంబేద్కర్ భవన్ నిర్మాణ కమిటీ వైస్ చైర్మన్ ఎక్కిరాల రమేష్,కొలువూరి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.